జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 74 విశాఖపట్నం ఆదివారం 05 నవంబరు 2023 8 పేజీలు వెల : 5.00



# ఏపీలో ముంచుకొస్తున్న ఎన్నికలు..
# జనం నాడి తెలియక కన్ఫ్యూజన్‌లో పార్టీలు..!

### ఏపీలో రాజకీయ సభలకు వెల్లువెత్తుతున్న జనం...జనాన్ని చూసి కొత్త లెక్కలు వేసుకుంటున్న పార్టీలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో సార్వత్రిక ఎన్నికలకు ఇంకా ఐదు నెలలు సమయం ఉండగానే రాజకీయ వేడి ఊపందుకుంది. అన్ని పార్టీలు ఎవరికి వారు ఎన్నికలకు సమాయత్తమవుతున్నారు. ఆయా పార్టీల అధ్యక్షులు కీలక నిర్ణయాలు తీసుకుంటూ నాయకులకు, కేడర్ కు దిశా నిర్ధేశం చేస్తున్నారు. సెప్టెంబర్ 9 వ తేదీన అరెస్టు అయ్యే నాటి వరకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు పలు కార్యక్రమాలతో జనం బాట పట్టారు. ఇక ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కూడా యువగళం పేరుతో ప్రజల్లోనే ఉండేవారు. మరోవైపు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా వారాహి విజయయాత్రలతో గత జూన్ నుంచి ప్రజల్లోకి వెళ్తున్నారు. అటు అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తమ నేతలను ఏడాదిన్నర ముందు నుంచే ప్రజల్లో ఉండేలా కార్యక్రమాలు రూపొందించుకుని ముందుకు వెళ్తోంది. ఎన్నికలు ఏ సమయంలో జరిగినా తాము సిద్ధమే అంటూ అన్ని పార్టీలు ఎన్నికల సమరోత్సాహాన్ని ప్రదర్శించాయి. ప్రజలు తమ వైపే ఉన్నారని అధికార, విపక్షాలు ఎవరి వాదన వారు చెప్తుంటే అసలు ప్రజలు ఎవరికి పట్టం కడతారనే దానిపై ఇంకా పూర్తి స్పష్టత రావడం లేదు. ఎవరి సర్వేలు వారు చేయించుకుంటున్నారు. ప్రయివేట్ సంస్థల ద్వారా,పార్టీలోని వ్యక్తుల ద్వారా కూడా అన్ని పార్టీలు క్షేత్ర స్థాయి పరిస్థితులపై నివేదికలు తెప్పించుకుంటున్నాయి. ఇక అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కూడా అన్ని పార్టీలు అభ్యర్థుల గురించి అభిప్రాయాలు ఇప్పటికే సేకరించాయి. ఇలా ఎన్నికలకు పూర్తి సన్నద్ధమవుతూ గెలుపుపై లెక్కలు వేసుకుంటున్నారు. ఆయా పార్టీల సభలకు జనం భారీగా తరలివస్తుండటంతో ఎవరికి వారే తమ గెలుపు ఖాయమంటూ ధీమా వ్యక్తంచేస్తున్నారు. దీంతో ఇప్పుడు సభలకు జనాలు భారీగా వస్తే గెలిచేసినట్లేనా? అన్న చర్చ రాజకీయ వర్గాల్లో మొదలయ్యింది.

ఏపీలో రాజకీయ సభలకు వెల్లువెత్తుతున్న జనం

రాష్ట్రంలో ఆ పార్టీ ఈ పార్టీ అని తేడా లేకుండా అన్ని పార్టీల సభలకు జనం భారీగా తరలివస్తున్నారు. అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల సభలకూ అనూహ్య స్పందన వస్తుంది. జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ వారాహి విజయయాత్రలకు భారీ స్థాయిలో జనం వస్తున్నారు. పార్టీ కార్యకర్తలతో పాటు సాధారణ జనం కూడా స్వచ్ఛందంగా తరలి వస్తున్నారంటూ జనసేన నాయకులు చెప్పుకొస్తున్నారు. పవన్ కళ్యాణ్ పట్ల, జనసేన పట్ల ప్రజల్లో ఆదరణ బాగా పెరిగిందనడానికి ఇది సంకేతమని ధీమా వ్యక్తంచేస్తున్నారు. దీంతో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా తమ విజయావకాశాలను లెక్కలు వేసుకుంటున్నారు. ఇక తెలుగుదేశం పార్టీ కూడా చంద్రబాబు అరెస్ట్ కు ముందు, చంద్రబాబు విడుదల సమయంలో వచ్చిన జన స్పందనతో కొత్త అంచనాలు వేసుకుంటుంది. చంద్రబాబు అరెస్ట్ కు ముందు జరిగిన రోడ్ షోలు,బహిరంగ సభలకు భారీగా జనం తరలివచ్చేవారు ప్రజల్లో ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతతోనే జనం భారీగా తరలివస్తున్నారని ఇది టీడీపీ విజయానికి సంకేతం అంటూ చెప్పుకొచ్చారు.

(మిగతా 2లో..)

# బఘేల్ సర్కార్ మహాదేవ్ పేరును కూడా వదిలిపెట్టలేదు..

## కాంగ్రెస్‌పై మండిపడ్డ మోదీ



రాయ్‌పూర్: కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రచారానికి నిధుల కోసం అక్రమ బెట్టింగ్ నిర్వాహకుల నుండి హవాలా డబ్బును ఉపయోగిస్తోందని ప్రధాని మోదీ శనివారం ఆరోపించారు. ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా దుర్గ్‌లో జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్‌కు సంబంధించిన బెట్టింగ్ యాప్ ఆరోపణల మధ్య ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై విరుచుకు పడ్డారు. ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నికల ప్రచారానికి నిధులు సమకూర్చేందుకు అక్రమ బెట్టింగ్ నిర్వాహకులు తీసుకొచ్చిన హవాలా డబ్బును కాంగ్రెస్ ఉపయోగించుకుంటోందని అన్నారు. మహాదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లు బఘేల్‌కు రూ. 508 కోట్లు చెల్లించినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శుక్రవారం ఆరోపించడంతో రాష్ట్రంలో పెనుదుమారం రేగింది. మోదీ మాట్లాడుతూ.. "మేం చెప్పినట్టు చేయడమే భారతీయ జనతా పార్టీ ట్రాక్ రికార్డ్. ఛత్తీస్‌గఢ్‌ను బీజేపీ ఏర్పాటు చేసింది. బాధ్యతతో మరింత అభివృద్ధి మార్గంలో తీర్చిదిద్దేందుకు సిద్ధంగా ఉన్నాం. కానీ కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి చేయడం సాధ్యం కాదు. అవినీతి ద్వారా ఖజానాను నింపుకోవడమే కాంగ్రెస్ పార్టీ పని. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం మిమ్మల్ని దోచుకునే ఏ ఒక్క ఛాన్స్ ని వదలిపెట్టదు. వారు 'మహాదేవ్' పేరును కూడా వాడుకున్నారు. రెండు రోజుల క్రితం, రాయ్‌పూర్‌లో పెద్ద ఆపరేషన్ జరిగింది. భారీగా కరెన్సీ నోట్లు దొరికాయి. అవన్నీ ఎవరికి వెళ్తున్నాయో ప్రజలందరికీ తెలుసు. దోచుకున్న డబ్బుతో కాంగ్రెస్ నేతలు ఇళ్లను నింపుకుంటున్నారు. దుబాయ్‌లో ఉన్నవారితో ముఖ్యమంత్రికి ఉన్న సంబంధాలను బయట పెట్టాలి. కాంగ్రెస్ మోదీని పగలు, రాత్రి దూషిస్తోంది. కానీ ముఖ్యమంత్రి ఇప్పుడు దేశంలోని దర్యాప్తు సంస్థలను కూడా దుర్భాషలాడడం మొదలుపెట్టారు. మోదీ దూషణలకు భయపడరని నేను ఛత్తీస్‌గఢ్ ప్రజలకు చెప్పాలనుకుంటున్నాను. అవినీతి పరులను ఎదుర్కోవడానికి మోదీని ప్రధానిని చేశారు.

(మిగతా 7లో..)

# విశాఖపట్నం షిఫ్ట్ అయ్యేందుకు చకచకా ఏర్పాట్లు..

## భవనాల ఎంపిక కొలిక్కి వచ్చినట్టేనా..?



విశాఖపట్నం: సీఎంఓ ఆఫీస్ విశాఖపట్నం షిఫ్ట్ అవ్వడానికి చకచకా పనులు జరిగిపోతున్నాయి. అక్కడ ప్రభుత్వ కార్యాలయాలు, సీఎం క్యాంప్ ఆఫీస్, సీఎం నివాసం ఇలా.. అన్ని విషయాలపై సీఎం జగన్ పర్యవేక్షణలో కమిటీ చర్యలు తీసుకుంటోంది. రాష్ట్ర సమగ్రాభివృద్ధి విధానంలో భాగంగా ఉత్తరాంధ్ర అభివృద్ధిపై విశాఖలో ముఖ్యమంత్రి పర్యవేక్షణ, సమీక్ష సమావేశాలకోసం అవసరమైన భవనాలపై సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వంలోని సీనియర్ అధికారులు సహా, ఇతర అధికారులు తమ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి అవసరమైన భవనాలను గుర్తించామని ఈ సందర్భంగా అధికారుల కమిటీ తెలియజేసింది. దీంతోపాటు విశాఖలో సీఎం క్యాంపు ఆఫీసుకోసం గుర్తించిన వివిధ భవనాల వివరాలను అధికారులు అందించారు. విశాఖలో ఇప్పటికే వివిధ ప్రభుత్వ విభాగాలు, వాటి కార్యాల యాలు 2,27, 287 చదరపు అడుగులు విస్తీర్ణంలో ఉన్నాయని కమిటీ గుర్తించింది. వీటిలో సీనియర్ అధికారులకు అవసరమైన క్యాంపు కార్యాలయాలు ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలు నిర్వహించుకోవచ్చని, వసతి కూడా ఆయా విభాగాల పరిధిలో ఉన్నవాటిని వినియోగించుకోవచ్చని తెలిపింది.

(మిగతా 2లో..)

## కరువుపై చర్చించని క్యాబినెట్ మీటింగ్ ఎందుకు?



అమరావతి: రైతాంగాన్ని కరువుకు వదిలేసిన కర్కశ ప్రభుత్వం అంటూ టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి కామెంట్స్ నారా లోకేష్ విరుచుకుపడ్డారు. కరువుపై చర్చించని క్యాబినెట్ మీటింగ్ ఎందుకు? అని ప్రశ్నించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కర్నూలు జిల్లాలో కరువు కారణంగా పనుల్లేక ఊళ్లకు ఊళ్లు ఖాళీ అవుతున్నాయన్న వార్తలు ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. వందేళ్లలో ఈ ఏడాదే అతి తక్కువ వర్షపాతం నమోదైనట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌కు రాజకీయ ప్రత్యర్థులను తప్పుడు కేసుల్లో ఇరికించడంపై ఉన్న శ్రద్ధ కరువుతో అల్లాడుతున్న రైతాంగాన్ని ఆదుకోవడంపై లేదని మండిపడ్డారు. అడ్డగోలు దోపిడీపై తప్ప కరువు నివారణ చర్యలు చేపట్టాలన్న సోయి లేదన్నారు. తీవ్ర కరువు పరిస్థితుల్లో రైతాంగం ఉంటే... వారి సమస్యలపై క్యాబినెట్ సమావేశంలో కనీసం చర్చించకపోవడం జగన్ ప్రభుత్వానికి అన్నదాతల సమస్యల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. వర్షాభావ పరిస్థితులపై ప్రభుత్వం కనీసం సమీక్ష చేయకపోవడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. 400 మండలాల్లో కరువు పరిస్థితులు ఉంటే కేవలం 100 మండలాల్లో కరువు అని ప్రభుత్వం ప్రకటించడం దారుణమన్నారు. కరువు కోరల్లో చిక్కి రైతాంగం విలవిల్లాడుతున్న ఈ కష్టకాలంలో నిబంధనలను సడలించి అయినా యుద్ధప్రాతిపదికన రైతులను ఆదుకోవాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను అని లోకేష్ పేర్కొన్నారు.

# చంద్రబాబుకు పరామర్శా.. రాజకీయ భేటీనా..?




హైదరాబాద్: తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడిని జనసేన అధినేత పవన్ కల్యాణ్ కలిసి, పరామర్శించారు. జూబ్లీహిల్స్ లోని చంద్రబాబు నివాసానికి నాదెండ్ల మనోహర్ తో కలసి పవన్ కల్యాణ్ వెళ్ళారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి గురించి పవన్ అడిగి తెలుసుకున్నారు. ఇరువురూ కాసేపు తాజా రాజకీయ పరిణామాల గురించి మాట్లాడుకున్నట్లు సమాచారం. చంద్రబాబు ఏఐజి ఆస్పత్రిలోనూ, ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రిలోనూ వైద్య పరీక్షలు చేయించుకుంటున్న సంగతి తెలిసిందే..

# కొచ్చిలో కుప్పకూలిన నేవీ హెలీకాప్టర్.. అధికారి మృతి



కొచ్చి: భారత నావికాదళానికి చెందిన చేతక్ హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో ఓ అధికారి ప్రాణాలు కోల్పోయారు. నేవీకి చెందిన హెలీకాప్టర్ శనివారం మధ్యాహ్నం నేవీ హెడ్ క్వార్టర్స్‌లోని ఐఎన్ఎస్ గరుడ రన్‌వేపై ఈ ప్రమాదం జరిగింది. పైలట్‌తో సహా ఇద్దరికి గాయపడ్డట్లు తెలుస్తున్నది. అలాగే, చాపర్ రోటర్ బ్లేడ్లు తగలడంతో రన్‌వేపై ఉన్న నౌకాదళ అధికారి మృతి చెందినట్లు సమాచారం. ఇద్దరు పైలట్లకు గాయాలైనట్లు ప్రాథమికంగా తెలుస్తున్నది. ఇద్దరిని నావికాదళ ప్రధాన కార్యాలయంలోని సంజీవని ఆసుప్రతికి తరలించగా చికిత్స పొందుతున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే కొచ్చి హార్బర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

## నవంబర్ 19న ఎయిర్ ఇండియా విమానాల్లో ప్రయాణించొద్దు.. ఖలిస్థానీ ఉగ్రవాది బెదిరింపు



న్యూఢిల్లీ/ఒట్టావా: నవంబర్ 19న ఎయిర్ ఇండియా విమానాల్లో సిక్కులు ప్రయాణించవద్దని ఖలిస్థానీ ఉగ్రవాది బెదిరించాడు. లేని పక్షంలో మీ ప్రాణాలకు ముప్పు ఉంటుందని హెచ్చరించాడు. కెనడాలో ఉంటున్న ఖలిస్థానీ ఉగ్రవాది, నిషేధిత సిక్స్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జే) సంస్థ చీఫ్ గురుపత్వంత్ సింగ్ పన్నూన్ విడుదల చేసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. 'నవంబర్ 19న ఎయిర్ ఇండియాలో ప్రయాణించవద్దని సిక్కు ప్రజలను కోరుతున్నాం. ఆ రోజు ప్రపంచ వ్యాప్తంగా ఎయిర్ ఇండియాను దిగ్బంధిస్తాం. నవంబర్ 19న ఎయిర్ ఇండియా విమానాల్లో ప్రయాణించవద్దు. లేదంటే మీ ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుంది' అని పేర్కొన్నాడు. కాగా, నవంబర్ 19న ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ విమానాశ్రయం మూసివేస్తారని పన్నూన్ తెలిపాడు. భవిష్యత్తులో ఆ విమానాశ్రయం పేరు కూడా మారుతుందని అన్నాడు. అలాగే నవంబర్ 19న జరుగనున్న ప్రపంచ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రస్తావిస్తూ 'ఈ నవంబర్ 19, ప్రపంచ టెర్రర్ కప్ ఫైనల్‌తో సమానంగా ఉంటుంది' అని ఆ వీడియోలో బెదిరించాడు.

## జనం నాడి తెలియక కన్ఫ్యూజన్‌లో పార్టీలు..!

(మొదటి పేజీ తరువాయి)

మరోవైపు చంద్రబాబు రాజమండ్రి జైలు నుంచి విడుదలై విజయవాడకు తిరిగి వచ్చే సమయంలో జాతీయరహదారిలో చాలాచోట్ల అర్ధరాత్రి సమయంలో కూడా ప్రజలు వేచిఉండటాన్ని మరింత అనుకూలంగా మలుచుకుంది తెలుగుదేశం పార్టీ. చంద్రబాబు నాయుడి అరెస్టుతో ప్రజల్లో సానుభూతి బాగా పెరిగిందని, దీని ప్రభావం వచ్చే ఎన్నికల్లో స్పష్టంగా కనిపిస్తుందని ఆ పార్టీ నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. ఇక వైఎస్సార్ సీపీ కూడా ఇదే ఫార్ములాను తనకూ వర్తించుకుని.. విజయంపై ధీమా వ్యక్తంచేస్తోంది. సామాజిక సాధికార బస్సు యాత్రలతో ఒక్కో నియోజకవర్గంలో జరుగుతున్న బహిరంగ సభలకు జనం పోటెత్తుతున్నారని, కేవలం బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీలే పాల్గొంటున్నప్పటికీ ఇంత పెద్ద ఎత్తున జనం తరలిరావడం వైసీపీ మరోసారి అధికారంలోకి వస్తుందనటానికి సంకేతాలని ఆ పార్టీ నేతలు చెప్పుకొంటున్నారు. ఇలా మూడు ప్రధాన పార్టీలు ఎలాంటి కార్యక్రమం నిర్వహించినా పెద్ద ఎత్తున జనం వస్తుండటంతో అసలు ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి వస్తుంది. మొత్తానికి రాజకీయ పార్టీలను జనం పూర్తిగా కన్ఫ్యూజన్‌లోకి నెట్టేస్తున్నారు.

జనాన్ని చూసి కొత్త లెక్కలు వేసుకుంటున్న పార్టీలు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ, జనసేన%ూ%ఇలా ఏ పార్టీ అయినా సభలు,సమావేశాలు నిర్వహించుకునేటప్పుడు భారీగా కేడర్ తో పాటు జనం కూడా హాజరయ్యేలా చూసుకుంటుంది. జనం హాజరును బట్టి అక్కడ స్థానికంగా ఉన్న బలాబలాలను బేరీజు వేసుకుంటాయి పార్టీలు. ఓ రకంగా సభలకు వచ్చే జనం సంఖ్య.. ఆ పార్టీ లీడర్స్, క్యాడర్స్‌లో నైతిక బలాన్ని పెంచుతుంది. అందుకే ఏ బహిరంగ సభ జరిగినా జనసమీకరణకు రాజకీయ పార్టీలు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తాయి. ఇలా జనసమీకరణలో కొంతమంది స్వచ్ఛందంగా వస్తే మరికొంతమందిని ఏదోవిధంగా తరలించేందుకు స్థానిక నేతలు చర్యలు తీసుకుంటారు. అయితే నిజంగా ఆయా పార్టీల మీద అభిమానం ఉన్న జనాలు మాత్రం ఇతర పార్టీల కార్యక్రమాలకు దూరంగా ఉంటారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని పార్టీల సభలకు, ఇతర కార్యక్రమాలకు పెద్ద ఎత్తున జనం వస్తుండటంతో.. జనం నాడి పట్టుకోలేక పార్టీలు కన్ఫ్యూజ్ అవుతున్నాయట. క్షేత్రస్థాయిలో ఏ పార్టీకి ఎంత బలం ఉందో తెలుసుకోలేని పరిస్థితి కూడా వస్తుందట. దీంతో ఒకటికి రెండుసార్లు స్థానిక పరిస్థితులు, బలాబలాలపై నివేదికలు తెచ్చుకునే పనిలో పడ్డాయట పార్టీలు. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే ఎన్నికల్లో ఓటరు నాడి ఎటువైపు ఉంటుందనేది కూడా ఊహించలేని పరిస్థితి ఏర్పడింది.

## విశాఖపట్నం షిఫ్ట్ అయ్యేందుకు చకచకా ఏర్పాట్లు..

(మొదటి పేజీ తరువాయి)

ఐటీ హిల్‌పై ఉన్న మిలీనియం టవర్‌లో అందుబాటులో ఉన్న 1,75,516 అడుగుల విస్తీర్ణంలో మిగిలిన సీనియర్ అధికారులు క్యాంపు కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవచ్చని వెల్లడించింది. ఇంకా కొంతమంది అధికారులకోసం, వారి కార్యాలయాల కోసం మరికొన్ని ప్రైవేటు భవనాలను గుర్తించామని, 3,98,600 చదరపు అడుగులు విస్తీర్ణాన్ని గుర్తించామని కమిటీ వివరించింది.ప్రభుత్వంలోని సీనియర్ అధికారులు కార్యలాపాలు, వారి వసతి కోసం ప్రభుత్వం భవనాలు, ప్రైవేటు భనాల్లో 8,01,403 చదరపు అడుగులు విస్తీర్ణాన్ని గుర్తించామని కమిటీ సీఎం జగన్‌మోహన్ రెడ్డికి తెలిపింది. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, వసతి కోసం ఐదు రకాల భవనాలను గుర్తించినట్టు కమిటీ వెల్లడించింది. ఆంధ్రాయూనివర్శిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్, ఓపెన్ వర్శిటీ బ్లాకులు, సిరిపురంలోని వీఎంఆర్‌డీఏ భవనాలు, మిలీనియం ఎ-టవర్, మిలీయనం బి- టవర్.. రుషికొండలోని టూరిజం రిసార్టులను గుర్తించామని కమిటీ తెలిపింది.

ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా..

ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, వసతి, అధికారులతో సమావేశాలకోసం సరపడా గదులు, భద్రతా సిబ్బంది ఉండేందుకు సదుపాయాలు, ఇలా అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్నామన్న కమిటీ%ూ% ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా, పౌరులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా, ముఖ్యమంత్రికి భద్రత తదితర అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి రాకపోకల సమయంలోకూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా, ట్రాఫిక్‌కు ఇబ్బంది రాకుండా, అదే సమయంలో సౌలభ్యతను దృష్టిలో ఉంచుకున్నామని తెలిపారు. ట్రాఫిక్ దృష్ట్యా, యూనివర్శిటీ అకడమిక్ కార్యకలాపాలకు ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో యూనివర్శిటీ భవనాలను పరిగణలోకి తీసుకోలేదని కమిటీ వెల్లడించింది. అలాగే, వీఎంఆర్‌డీఏ ప్రాంతంలోకూడా పెద్ద ఎత్తున రద్దీ ఉంటుందని, చుట్టూ పెద్ద ఎత్తున వ్యాపార సంస్థలు ఉన్నాయి, భద్రతాపురంగా ఇబ్బంది ఉందని, సీఎం క్యాంపు కార్యాలయం ఇక్కడ పెడితే వారందరికీ ఇబ్బందులు వస్తాయని తెలిపిన అధికారులు. సరైన వసతికూడా దీనికి సమీపంలో లేదని అధికారులు తెలిపారు. అలాగే మిలీనియం టవర్‌లో ఒక దాంట్లో ఇప్పటికే కొన్ని కంపెనీలు నడుస్తున్నాయని, రెండో టవర్‌కూడా ఆఫీసుకు సరిపోయినా, సీఎం వసతికి సరిపోదని వివరించారు. పైగా భద్రతా కారణాలవల్ల కూడా అంత అనుకూలత లేదని స్పష్టంచేశారు.

రుషికొండ వద్ద నిర్మించిన రిసార్టులకోసం నిర్మించిన భవనాలు సీఎం క్యాంపు కార్యాలయంకోసం అత్యంత అనుకూలంగా ఉన్నాయన్న అధికారులు.. వీఐపీల రాకపోకల వల్ల పౌరులకు ఎలాంటి అవాంతరాలు లేకుండా, నగరంలో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఈ భవనాలు ఉన్నాయని వివరించారు. పార్కింగ్, ఆఫీసు, వసతి, భద్రతా సిబ్బందికి, సీఎం సెక్రటరీల కార్యకలాపాలకు, ఈ భవనాలు సరిపోతాయని, అలాగే గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన హెలికాపాడ్ కూడా సమీపంలోనే ఉందని వెల్లడించారు. దీనివల్ల నగరంలో ట్రాఫిక్‌కు ఇబ్బందిలేకుండా, పౌరులకు కూడా ఎలాంటి ఇబ్బందిలేకుండా ఉంటుందని పేర్కొన్నారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని నివేదికను ఖరారు చేస్తున్నామని తెలిపారు. అయితే కమిటీ మరోసారి సీఎంతో సమావేశం అయి భవనాలను ఫైనల్ చేసే ఆలోచనలో ఉన్నారు సీఎం జగన్. ఈ క్రమంలో డిసెంబర్ లోపల సీఎం క్యాంప్ ఆఫీస్ వైజాగ్ కు తరలి వెళ్లడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు.

# నిబద్ధతకు మారుపేరు ఆ కుటుంబం


### నాన్న నుంచి నేర్చిన పాఠాలే కాంగ్రెస్ పార్టీ పదవులకు మూలం.

### పిసిసి ప్రధాన కార్యదర్శి కాలువ హరిత వెల్లడి.



హిందూపురం: ప్రజాపాలన ప్రతినిధి :నాన్న కాలువ వెంకటనారాయణ 1976లో కాంగ్రెస్ పార్టీలోకి అడుగుపెట్టి పార్టీకి సేవలు అందించారని ఆ సమయంలోనే మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామిని కాంగ్రెస్ పార్టీకి పరిచయం చేసి ఎమ్మెల్యేగా ఆయన గెలుపుకు నాన్న కృషి చేశారని పిసిసి ప్రధాన కార్యదర్శి కాలువ హరిత అన్నారు. శనివారం స్థానిక పట్టణంలోని ఆమె నివాసంలో విలేఖరులతో ఆమె మాట్లాడారు. కార్మిక నాయకుడిగా ఎంతమంది శ్రామికులకు సేవలు అందించిన ఘనత తన తండ్రికి దక్కిందన్నారు. ఆ నాయకత్వ లక్షణాలే కాంగ్రెస్ పార్టీలో చేరడానికి అవకాశం కలిగిందన్నారు. నాన్న అడుగుజాడల్లో నడవాలని కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగా సేవలందించాలని తపనతో 2007 లో భారత తపాలా శాఖలో పోస్ట్ మాస్టర్ గా ఉద్యోగానికి రాజీనామా చేసి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీలోకి అడుగుపెట్టి సభ్యత్వం తీసుకోవడం జరిగిందని ఆమె అన్నారు. ఆ సమయంలోనే మున్సిపల్ ఎన్నికలలో 17వ వార్డు కౌన్సిలర్ గా ప్రజలు ఎన్నుకోవడం జరిగిందన్నారు. తదుపరి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ప్రజలకు పార్టీకి సేవలు అందించడం జరిగిందన్నారు. 2009 లో వైయస్ రాజశేఖర్ రెడ్డి దుర్మరణం తర్వాత ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి స్థాపించిన పార్టీలోకి వెళ్లకుండా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ ప్రజలకు సేవలు అందించానని హరిత పేర్కొన్నారు. ఆ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి నప్పటికీ కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి మద్దతు లభించినప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగడం జరిగిందన్నారు. 2008 లో డిసిసి జనరల్ సెక్రెటరీగాను,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగాను, ప్రస్తుతం పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పదవులు లభించడం పూర్వజన్మ సుకృతం అన్నారు. పిసిసి ప్రధాన కార్యదర్శి పదవి రావడానికి ముఖ్య కారకులైన ఏఐసిసి కార్యదర్శి వేణుగోపాల్ ,సోనియాగాంధీ, రాహుల్ గాంధీ,మల్లికార్జున ఖర్గే, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరా రెడ్డి లకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. పదవులకు ఆశపడనని పదవులే నేను చేసిన సేవలకు ప్రతి ఫలంగా దక్కుతున్నాయని అన్నారు.బిజెపి ప్రభుత్వం ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని వాటన్నిటిని తొలగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మహిళలకు అన్ని రంగాలలో ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన మహిళా బిల్లు మహిళలకు న్యాయం జరగడం లేదని విమర్శించారు. బీసీలకు కులగణన చేయాలనేది తమ కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు.రాబోవు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజారిటీతో గెలుపొంది అన్ని వర్గాలకు మేలు చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని కాలువ హరిత ఘంటాపథంగా పేర్కొన్నారు.

# పోలవరం నిర్మాణం ఏడాదిపాటు లేనట్లే!



అమరావతి :ప్రజాపాలన ప్రతినిధి :ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో కీలకమైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన పనులేమీ చేయకుండానే ఒక ఏడాదిని కోల్పోతున్నామా? ఈ ఏడాది జూన్ నుంచి పరిస్థితులు చూస్తుంటే అలాగే అనిపిస్తోంది. నవంబరు నెల వచ్చింది. కీలకమైన నిర్మాణ పనుల సీజన్ ప్రారంభమవుతున్నా ఇప్పటికీ అనేక ముఖ్యాంశాలపై తుది నిర్ణయాలు కొలిక్కి రాలేదు. ఆ మేరకు కేంద్ర నిపుణులతో రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులూ జరపట్లేదు. ఫలితంగా సీజన్ ప్రారంభమవుతున్నా పనులేవీ చేపట్టేందుకు వీల్లేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటికిప్పుడు మొదలుపెట్టినా.. టెండర్లు పిలవడం, యంత్ర సామగ్రి సమకూర్చుకోవడం లాంటి సన్నాహాలకు 40 రోజులకు పైగా సమయం పడుతుంది. తర్వాత క్రిస్మస్, సంక్రాంతి.. ఆపై ఎన్నికల పరిస్థితులు వచ్చేస్తాయి. అన్నీ సవ్యంగా ఉన్నప్పుడే పోలవరంపై జగన్ సమీక్షలు నిర్వహించేదే అంతంత. అలాంటిది జనవరి తర్వాత ఇక పనులు సాగుతాయా అన్న సందేహాలు ఇంజినీరింగ్ అధికారుల్లోనూ ఉన్నాయి. దాంతో పోలవరం నిర్మాణంలో మరో కీలక ఏడాది కోల్పోయినట్లే అవుతుంది..

వరదల నుంచి పనులకు బ్రేక్

పోలవరంలో ప్రధాన డ్యాం నిర్మాణానికి వరద కాలంలోనూ ఆటంకం లేకుండా పనులు చేసుకునేందుకు రూ.వందల కోట్లు వెచ్చించి ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలు నిర్మించారు. అయినా ఎగువ డ్యాం నుంచి సీపేజీని సరిగా అంచనా వేసి అవసరమైన చర్యలు తీసుకోపోవడంతో పోలవరంలో పెద్ద సమస్య తలెత్తింది. ప్రధాన డ్యాంలో అంచనాలకు మించిన సీపేజీ ముంచెత్తడంతో పనులకు బ్రేక్ పడింది. నవంబరు నుంచి వరదలు తగ్గాయి. లీకైన నీటిని కొంత గ్రావిటీ ద్వారా, మరికొంత ఎత్తిపోసి మళ్లిస్తున్నారు. కొన్ని కీలకాంశాలపై ఇప్పటికీ నిర్ణయాలు లేక పనులు ముందుకు సాగడం లేదు. అలా ఈ ఏడాది జూన్ నుంచి అక్టోబరు వరకూ ప్రధాన డ్యాంలో పనులు ఆగిపోయాయి. పోలవరంలో డయాఫ్రం వాల్ కొంతమేర దెబ్బతిందని నేషనల్ హైడ్రోపవర్ కార్పొరేషన్ అధ్యయనంలో తేల్చింది. దెబ్బతిన్నంత మేర సమాంతరంగా మరో డయాఫ్రం వాల్ నిర్మించి, దాన్ని ప్రస్తుతం ఉన్న వాల్‌తో అనుసంధానం చేయొచ్చని సిఫార్సు చేసింది. దానిపై కేంద్ర జల సంఘం, రాష్ట్రప్రభుత్వం కలిసి నిర్ణయం తీసుకోవాలి. కొత్త డయాఫ్రం వాల్ రూ.800 కోట్లతో నిర్మించాలనేది రాష్ట్ర ఇంజినీర్ల అభిప్రాయం. దెబ్బతిన్నంత మేర సమాంతరంగా కొత్తది నిర్మించి, మిగిలిన దాంట్లో పాతదానికి మరమ్మతులు చేసి రెండూ అనుసంధానం చేయాలనేదీ పరిశీలనలో ఉంది. ఇలా చేస్తే రూ.454 కోట్లు ఖర్చవుతుందని లెక్క. ఇప్పటి వరకూ కేంద్రజలసంఘం, రాష్ట్ర అధికారులు కలిసి నిర్ణయం తీసుకోలేదు. దీంతో పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయో తెలియని పరిస్థితి..మరోవైపు ఇక్కడ ప్రధాన డ్యాం నిర్మించాల్సిన ప్రాంతంలో గోదావరి గర్భం కోసుకుపోయింది. అక్కడ కొంతమేర ఇసుకతో నింపి వైబ్రోకాంపాక్షన్‌తో ఆ ప్రాంతాన్ని మునుపటి స్థాయికి తీసుకురావడానికి పనులు చేశారు. ఆ కింద క్లే కోర్ (నల్ల రేగడి) నేలలు ఉన్నాయి. ఇలాంటిచోట పనులు చేపట్టే విషయంలో సాంకేతికంగా కేంద్ర జలసంఘం, నిపుణులు మార్గనిర్దేశనం చేయాలి. అవి తేలితే తప్ప పనులు చేసే ఆస్కారం లేదని అధికారులు చెబుతున్నారు..

## దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ దళితుల ఐక్యమత్యాన్ని చాటాలి: టిడిపి నేత పెదపూడి ఆనంద్ బాబు



ఎన్టీఆర్ జిల్లా,ప్రజాపాలన ప్రతినిధి :కంచికచర్ల దళిత యువకుడు శ్యాం కుమార్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. రాష్ట్రంలో దళితుల పరిస్థితి పై రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ చేసిన వ్యాఖ్యలు ఈ రాష్ట్రంలో దళితుల పరిస్థితికి అద్దం పడుతుంది.సాక్షాత్తు రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఈ ప్రభుత్వంలో నేనే బాధితుడినంటూ వ్యాఖ్యలు చేయడం జగన్ రెడ్డి దళిత వ్యతిరేక ధోరణికి నిదర్శనం.అని వైసీపీ ప్రభుత్వ పాలనలో దళితులపై జరిగినన్ని వ్యక్తిగత దాడులు మరే ప్రభుత్వంలోజరగలేదు.అలాగే.వైసీపీ ప్రభుత్వం చేస్తున్న పాపాలు దళితులకు శాపాలుగామారాయి.దళితులకుమేనమామనవుతానన్నందుకు వారిపై దాడులను ప్రోత్సహించుకంసమామలాగా మారారు.దళితులందరూ మూకుమ్మడిగా ఓట్లు వేసి గెలిపించినందుకు రాష్ట్రంలో స్వేచ్ఛగా జీవించే హక్కు లేకుండా చేశారు.వైసీపీ ప్రభుత్వంలో దళితుల పథకాలను తీసివేసిన దళిత ద్రోహి జగన్ రెడ్డి.వైసీపీ ప్రభుత్వం వచ్చాక దళితులు ఆత్మ రక్షణలో పడ్డారు.వైసీపీ ప్రభుత్వ అరాచకాలపై దళితమేధావులుస్పందించాలి.ఏపీలో దళిత జాతిని అంతమొందించేందుకు జగన్ రెడ్డి కుట్ర పన్నుతున్నారు.దళితుల పాలిట తేనె పూసిన కత్తిగా జగన్ రెడ్డి తయారయ్యారు.జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చేందుకు దళితులను వాడుకొని కరివేపాకుల తీసివేశారు. దళితులపై చేస్తున్న అరాచకాలకు ఆత్మగౌరవం ఉన్న వైసీపీలోని దళిత ప్రజాప్రతినిధులు రాజీనామా చేయాలి.ఏపీలో జరుగుతున్న దళితులపై దాడులపై అంబేద్కర్ వాదులు అందరూ కలిసి తగిన కార్యాచరణ రూపొందించాలి.వైసీపీని గద్దెనెక్కించిన దళితులు ఎందుకు ఈ ప్రభుత్వానికి ఓటు వేసామా అని సిగ్గు పడుతున్నారు.దళిత యువకుడు పై దాడి జరిగితే దళిత హోం మంత్రి మరియు ఇతర మంత్రులు ఏం చేస్తున్నారు అని పెదపూడి ఆనంద్ బాబు త్రివరంగా ఖండించారు.

## దారపనేనికి ఆత్మీయుల పరామర్శ



కనిగిరి నవంబర్ 4 ప్రజాపాలన ప్రతినిధి : కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ను శనివారం ప్రకాశం జిల్లా టిఎన్ఎస్ వి మాజీ జిల్లా కార్యదర్శి పోకనాయుడు బాబు, రాయవరపు కిరణ్ చౌదరి పరామర్శించారు. ఇటీవల అస్వస్థతకు గురై మెరుగైన వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి వచ్చిన మా బాబాయ్ ఆయురారోగ్యాలతో, ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారివురు తెలిపారు. దారపనేని ని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంపై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలని బాబాయ్ ని నాయుడు, కిరణ్ కోరారు.

## ఖమ్మంలో కేసీఆర్ సభను విజయవంతం చేయాలి..

రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపు..



ఖమ్మం, నవంబర్ 4 (ప్రజాపాలన న్యూస్): ఈనెల 5వ తేదీన ఖమ్మం లో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హాజరుకానున్నారని, ఈ బహిరంగ సభకు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన ఖమ్మంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరావాలని కోరారు. సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక నూతన పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మేయర్ పునుకొల్లు నీరజ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చేపలు వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి

ఏలూరు : జిల్లా టి నర్సాపురం మండలం బొర్రంపాలెం గ్రామ శివారులోని ఎర్రకాలువ జలాశయం లో చేపలు వేటకు వెళ్లి జట్టి సత్యనారాయణ 55 సంవత్సరాలు ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు వివరాల్లోకి వెళితే సత్యనారాయణ ప్రతిరోజు చేపల వేటకు వెళ్లి జీవన సాగిస్తాడు శుక్రవారం సాయంత్రం చేపల వేట సాగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందాడు సదరు విషయం తెలుసుకున్న టీ నర్సాపురం పోలీస్ వారు ఎస్ఐ సుధీర్ కుమార్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పూర్తి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు

# పేరాల హైస్కూల్‌గ్రౌండ్‌లో ఇసుక తవ్వకాలు

## వెంగళరావునగర్ పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి
## ప్రభుత్వ వైద్యశాలలకు గేట్లు అమర్చాలి
## పేరాల హైస్కూల్ క్రీడా మైదానాన్ని కాపాడాలి
## సీపీఎం పాదయాత్ర లో వెలుగు చూసిన సమస్యలు




చీరాల, నవంబర్ 04, ప్రజాపాలన : సిపిఎం పాదయాత్ర బృందం రెండోరోజు పట్టణంలో పర్యటించారు. పేరాల ఎఆర్ఎం ఉన్నత పాఠశాల మైదానాన్ని పరిశీలించారు. ఇసుక అక్రమ వ్యాపారులు, విద్యార్ధుల క్రీడా మైదానాన్ని కూడా వదల్లేదని, సుమారు 300 టిప్పర్ల వరకు పాఠశా ల మైదానాన్ని తవ్వి, సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. మైదానంలో ఇసుక తవ్విన గుంటలకు, పట్టణంలోని చెత్త, వ్యర్ధాలతో నింపి, దాని పైన ఎర్ర మట్టి పోసి చదును చేశారని ఆరోపించారు. పాఠశాల మైదానం లో ఇసుక తవ్వకాలపై, విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడ్డవారి పై చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో విద్యార్ధులు, సమీప ప్రాంత యువకులు ఆడుకునేందుకు, అనువుగా ఉన్న క్రీడా మైదానంలో, అక్రమంగా ఇసుక తవ్వి, ఆ గుంటలకు ఎర్రమట్టి పోసి చదును చేసి, ఆడుకునేందుకు వీలులేకుండా, మైదానం మధ్యలో పార్కునిర్మాణం చేశా రని,ఆ ప్రాంత యువకులు సిపిఎం బృంధం దృష్టికి తెచ్చారు. తక్షణం పాఠశాల మైదానాన్ని ఆడుకునేందుకు, అనువుగా మార్చాలని కోరారు. వెంగళరావునగర్‌లో నివాసం ఉ ంటున్న, పేదల ఇళ్లకుపట్టాలు ఇచ్చి,వారి నివాసప్రాంతంలో డ్రైన్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. శిధిలావస్థకు చేరిన సంక్షేమ వసతి గృహ సముదాయ భవనాలను తొలగించి, నూతన భవనాలను నిర్మించాలని కోరారు. శిధిలావస్థకు చేరిన భవనాల్లో, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. అధికారులు ఆ భవనాలను పరిశీలించి, చర్యలు తీసుకోవాలని కోరారు. ప్ర భుత్వ వైద్యశాలకు వెళ్లే అన్ని వైపులా గేట్లను అమర్చాలని కోరారు. పాదయాత్రలో సిపిఎం కార్యదర్శి ఎన్.బాబురావు, నాయకులు ఎం.వసంత రావు, పి.కొండయ్య, జి.ప్రతాప్‌కుమార్, ఎల్.జయరాజు, ఎన్.వెంకట్రావు, కె.రాజాలు, పి.ఆదిశంకర్, ఎం.సత్యమూర్తి, ఐ.వి.ప్రసాద్, వి.భగ వాన్ దాస్, ఎం.అయ్యప్ప రెడ్డి, ఎన్.లక్ష్మీ, జి.శ్రీను, సత్యవేలు, శివనాడియన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ లపై ఆక్రమణల తొలగింపు



నరసాపురం, నవంబర్ 4 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణంలోని మెయిన్ రోడ్డులో రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న రోడ్డుకు ఇరువైపులా ఉన్న తోపుడు బండ్లను, బడ్డీలను, ఫుట్ పాత్ లపై అడ్డదిడ్డంగా పారేసిన చెత్తను శనివారం మునిసిపల్ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ కోడూరు వెంకటేశ్వర రావు పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి మెయిన్ రోడ్డు లో పర్యటించి రోడ్డు మార్జినులో బడ్డీ కొట్లు, తోపుడు బండ్లు, చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారులు ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా తమ వ్యాపారాలను నిర్వహించుకోవాలని లేనిపక్షంలో పోలీసు సిబ్బంది సహకారంతో ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ క్రమ బద్దీకరిస్తామని తెలిపారు రోడ్లపై అడ్డదిడ్డంగా చెత్తను పారవేయ వద్దని వ్యాపారులకు సూచించారు. లేనిపక్షంలో తగిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ సిబ్బంది, మునిసిపల్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకు దోపిడీ కేసు నిందితుడి అరెస్టు





నరసాపురం, నవంబర్ 4 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం పట్టణంలో సంచలనం సృష్టించిన బ్యాంకు దోపిడీ కేసులో నిందితుడిని అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ యు. రవిప్రకాష్ వెల్లడించారు. స్థానిక పట్టణ పోలీసు స్టేషనులో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ యు. రవి ప్రకాష్ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీన పట్టణంలోని జోశ్యుల వారి వీధిలోని ఎస్.బి.ఐ బజార్ బ్రాంచిలో ముసుగు ధరించిన ఒక వ్యక్తి మహిళా క్యాషియర్ ను, మరొక ఉద్యోగిని కత్తితో బెదిరించి ఆరున్నర లక్షల రూపాయలు దొంగిలించుకుపోయిన సంఘటనపై కేసు నమోదు చేసి సీసీటీవీ పుటేజిని పరిశీలించి దర్యాప్తు కొరకు నాలుగు బృందాలు ఏర్పాటు చేశామని తెలిపారు. దర్యాప్తులో భాగంగా స్థానికంగా కత్తులు అమే వ్యాపారిని విచారించగా అతను ఇచ్చిన సమాచారం మేరకు పట్టణంలోని రుస్తుంబాద గ్రేస్ గోయల్ నగర్ చెందిన తానేటి సురేష్ బాబు (45) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించాడని అతని వద్ద నుండి చోరీ సొత్తు రూ. 6.50 లక్షలు, నేరానికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. నిందితుడు తానేటి సురేష్ బాబు స్థానికంగా వడ్డీ వ్యాపారం చేస్తూ ఇతరుల వద్ద నుండి తక్కువ వడ్డీకి సొమ్ము తీసుకొని ఎక్కువ వడ్డీకి అప్పులు ఇస్తూ ఉంటాడని ఈ నేపథ్యంలో ముద్దాయి వద్ద సొమ్ములు తీసుకున్నవారు తిరిగి ఇవ్వకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డ నిందితుడు తాను సొమ్ము తీసుకున్న వారి బకాయిలు తీర్చడంకొరకు ఈ చోరీకి పాల్పడేందుకు నిర్ణయించుకుని గతంలో తాను గతంలో గోల్డ్ లోను తీసుకున్న ఎస్.బి.ఐ బజార్ శాఖ బ్రాంచి దీనికి అనుకూల మని భావించి ముందుగా రెండు రోజుల పాటు రెక్కీ నిర్వహించి మధ్యాహ్న భోజన విరామ సమయంలో బ్యాంకు సిబ్బంది తక్కువగా ఉండడం గమనించి ఈ చోరీకి పాల్పడినట్టు ఎస్పీ వివరించారు. తక్కువ సమయంలోనే కేసును చేదించిన నరసాపురం డిఎస్పీ కె.రవి మనోహర చారి, సిఐలు జి. శ్రీనివాస యాదవ్, కె. సతీష్, సిహెచ్ వెంకటేశ్వరరావు, ఎస్సైలు బి.ఎస్.డి.ఆర్ ప్రసాద్, కె. గుర్రయ్య, బాదం శ్రీను, జే.వి.ఎన్ ప్రసాద్, ఎస్.కె రెహమాన్, హెడ్ కానిస్టేబుల్ వేణు, పీసీలు వాసు, జి. శ్రీనుబాబు, భాగ్యరాజు, వశిష్ట, ఎస్ చక్రవర్తి, వి శ్రీనివాసులను ఎస్పీ అభినందించి వారికి క్యాష్ రివార్డులు అందజేశారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన కమీషనర్



నరసాపురం, నవంబర్ 4 (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి, జిల్లా కలెక్టర్ల ఆదేశాల మేరకు ఎస్ఎస్ఆర్ 2024 లో భాగంగా శనివారం నియోజకవర్గంలోని ప్రతీ పోలింగు కేంద్రం వద్ద స్పెషల్ కాంపెయిన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా నరసాపురం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రతి పోలింగు కేంద్రం లోనూ బూత్ లెవెల్ అధికారులకు డ్రాఫ్ట్ ఎలెక్టోరల్ జాబితాతోపాటు అవసరమైన ఫారం- 6,7,8 లను పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంచాలని కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు అధికారులను ఆదేశించారు.

## ప్రతి గడపకు భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలు



భీమవరం, నవంబర్ 4 (ప్రజాపాలన ప్రతినిధి) : పశ్చిమగోదావరిజిల్లా తెదేపా అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి గడపకు భవిష్యత్తుకు గ్యారెంటీ సంక్షేమ పథకాలను వివరిస్తూ లబ్ధిదారులను ఆన్లైన్లో నమోదు కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం పట్టణంలోని 34 వ వార్డు అల్లూరి సీతారామ రాజు నగర్లోని క్లస్టర్ ఇంచార్జ్ భూపతిరాజు బుజ్జిరాజు, యూనిట్ ఇంచార్జ్ డి.వి సత్యనారాయణరాజు పర్యవేక్షణ లో అపార్ట్మెంట్ల వాచ్ మెన్లకు మధ్యతరగతి, పేద ప్రజలకు భవిష్యత్తు గ్యారెంటీ పథకాల సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల ముందు నవరత్నాల పథకాలతో పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకుంటామని చెప్పి అధికారంలోకి వచ్చాక మాటమార్చి మడంతిప్పి ప్రజలను మోసంచేశారని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని వచ్చే ఎన్నికలలో చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, సంవత్సరానికి మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు అందజేయడంతో పాటు సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను అమలుచేస్తూ చంద్రబాబు భవిష్యత్తుకు గ్యారెంటీగా ఉంటారని అన్నారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ భూపతిరాజు బుజ్జిరాజు, యూనిట్ ఇన్చార్జి డి.వీ.సత్యనారాయణరాజు, బూత్ ఇన్చార్జులు డి.వి.ఎస్.లక్ష్మి, వజ్జిపర్తి గురుమూర్తి, కొల్లేపర శ్రీనివాసరావు, తలుపురి బాలయ్య, ములుగుర్తి శ్రీనివాస్, ములుగుర్తి లక్ష్మీనాగప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు నవంబర్ 4 ప్రజా పాలన ప్రతినిధి మం డల కేంద్రంలోని చందర్లపాడు గ్రామంలో రక్షిత మంచి నీటి సరఫరా ఓవర్ హెడ్ ట్యాంకును స్థానిక ఎమ్మెల్యే మనిత ఒక జగన్మోహన్ రావు లాంఛనంగా ప్రారంభించారురూ.72 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా 1 లక్ష 20 వేల లీటర్ల కెపాసిటీ గల ఓవర్ హెడ్ ట్యాం కు నిర్మాణం పూర్తిచేశారు దీనితోపాటుగా జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా మంచినీటి పైపులైన్లు ఇం టింటికి కుళాయి ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారురూ.10 లక్షల అంచనా వ్యయంతో ఎస్సీ కాల నీలో కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారుజలజీ వన్ మిషన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి తాగు నీటిని సరఫరా చేయాలని కాంట్రాక్టర్లకు- అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. పైపులైన్ల ఏర్పాటు పను లను స్థానిక ప్రజాప్రతినిధులు -పార్టీ నాయకులు దగ్గ రుండి పర్యవేక్షించాలని సూచించారు

## నవంబర్ 11న పల్నాడు జిల్లా ఎఐటియుసి ప్రధమ మహాసభలను జయప్రదం చేయండి




పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 4 (ప్రజా పాలన ప్రతినిధి. )నవంబర్ 11న పల్నాడు జిల్లా ఎఐటియుసి ప్రధమ మహాసభలను జయప్రదం చేయండి అని ఏ ఐ టి యు సి పల్నాడు జిల్లా కన్వీనర్ కాసారా0 బాబు పిలుపునిచ్చారు. నరసరావుపేట జిల్లా కేంద్రంలో ఏ ఐ టి యు సి పల్నాడు జిల్లా ప్రధమ మహాసభలు జరుగు ఉన్నాయని ఈ మహాసభలకు రాష్ట్ర జిల్లా నాయకులు హాజరుకానున్నారని జిల్లా వ్యాప్తంగా 500 మంది ప్రతినిధులు హాజరుకానున్నారని ఆయన అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల పైన సమస్యల పైన సమరశీల పోరాటాల నిర్వహించేందుకు భవిష్యత్తు కార్యక్రమం రూపొందించేందుకు ఈ మహాసభలు దోహదపడతాయని ఆయన అన్నారు ఈ మహాసభ సంబంధించిన కరపత్రాలను ఈరోజు కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారులు వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ రంగ సంస్థలను జిఐసి..ఎల్ఐసి ఓడరేవులు విమానాలు హైవేలు రైల్వేలు విశాఖ స్టీల్ ప్లాంట్ మొత్తాన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానే అంబానీలకు అప్పజెప్తాన్ని ఏఐటీయుసీగా తీవ్రంగా ఖండిస్తున్నామని రానున్న కాలంలో కార్మిక వర్గ పక్షాన మరియు ప్రభుత్వ సంస్థలను కాపాడేందుకు కార్మిక వర్గాన్ని ఒక తాటి మీద తెచ్చేందుకు పోరాటాలు చేసేందుకు..ఈ మహాసభ దోహదపడతాయని కావున ఈ మహాసభలకు పట్టణ ప్రముఖులు విద్యావేత్తలు, మేధావులు అందరూ సహకరించి మహాసభలు జయప్రదం చేయవలసిందిగా మనవి చేస్తున్నాం.. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి ఏరియాఅధ్యక్ష కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య వైదన వెంకట్ జక్రం ఎస్.కె చిన్న జాను సైదా దుర్గయ్య రాంబాబు రాజు ఏసోబు గుండాల హర్ష తదితరులు పాల్గొన్నారు..

## సెయింట్ ఆన్స్ లో విజయవంతంగా ముగిసిన చిప్ డిజైనింగ్ పై వర్క్‌షాప్




చీరాల, నవంబర్ 04, ప్రజాపాలన : చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో చిప్ డిజైనింగ్ పై వర్క్ షాప్ విజయవంతంగా ముగిసినట్లు, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి.రమణమూర్తి తెలియజేశారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐ.ఓ.టి) విభాగం వారి ఆధ్వర్యంలో, గత నెల 30నుండి ఈ నెల 4వ తేది వరకు, బి.టెక్ 2వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ వారి సహకారంతో, చిప్ డిజైనింగ్ పై వర్క్ షాపును నిర్వహించినట్లు, కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్.మొయి ద వేణుగోపాలరావు తెలిపారు. ఆధునిక ఎలక్ట్రానిక్స్‌లో, చిప్ డిజైనింగ్ ఎంతో ప్రాముఖ్యత వహిస్తుందని, వివిధ పనులను, వేగవంతంగాను, ఖచ్చితంగాను నిర్వహించటానికి,ఎలక్ట్రానిక్స్ పరికరాలను పనిచేయించటానికి, సరియైన చిప్ డిజైనింగ్ ఎంతో ప్రాముఖ్యత వహిస్తుందని తెలి పారు. ఈ వర్క్ షాప్‌లో, చిప్ డిజైనింగ్ లోని ప్రాధమింకాంశాలు, చిప్ తయారీ లోని వివిధ దశలు, చిప్ తయారు చేసేటపుడు, ఏయే అం శాలను దృష్టిలో ఉంచుకోవాలి, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు, ఐ.ఒ.టి విభాగాధిపతి డాక్టర్ యస్.ఇంద్రనీల్ తెలిపారు. చిప్ డిజైనింగ్ పై విద్యార్థులకు, ఈ వర్క్ షాప్ లో లైవ్ వైర్, పి.సి.బి., విజార్డ్ సాఫ్ట్ వేర్ పై, ప్రాక్టికల్స్ నిర్వహించి, పరిశ్రమలలో ఉపయోగించే చిప్స్ తయారు చేయించటం జరిగిందని తెలిపారు. ఈ వర్క్ షాప్ లో ఎ.పి.యస్.యస్.డి.సి. నుండి యం.ఉమా మహేశ్వర రావు, విద్యార్థులకు చిప్ డిజైనింగ్ పై, అవగాహన కల్పించి వాటిని విద్యార్థులచే తయారు చేయించారు. కార్యక్రమంలో వివిధ విభాగాధిపతు లు, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో 37వ రోజు కు చేరిన అన్నదానం



చీరాల, నవంబర్ 04, ప్రజాపాలన : వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో, చీరాల మండలం దేవాంగపురిలోని, గంగా భ్రమరాంబ సమేత నాగలింగేశ్వరస్వామి ఆలయంలో, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బట్ట మోహన్‌రావు మాట్లాడుతూ, వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వ ర్యంలో, అన్నదాన కార్యక్రమం 37వ రోజుకు చేరిందన్నారు. అన్నదాన కార్యక్రమానికి, సహకరిస్తున్న రోటరీసభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి ఏవి సురేష్ బాబు, రోటరీ సభ్యులు బండారు రాజేష్, గుత్తి పరంజ్యోతి, సప్రం రోహిణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఇంచార్జి వెంకటేష్ ని పరామర్శించిన చీరాల నేతలు



చీరాల, నవంబర్ 04, ప్రజాపాలన : రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై, చికిత్స పొందుతున్న, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జీ కరణం వెంకటేష్ ని, చీరాల నేతలు, హైదరాబాద్ బంజారాహిల్స్ లోని, వారి నివాసం వద్ద కలిసి పరామర్శించారు. వైసిపి ఇంచార్జి వెంకటేష్ ని పరామర్శించిన వారిలో, వైసిపి జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ హుమయూన్ కబీర్, షేక్ సు భాని, మేరుగ ఇస్సాకు తదితర చీరాల నేతలు ఉన్నారు.

## రిలే నిరాహార దీక్ష శిబిరంలో మిన్నంటిన జనసేన నాయకుల నినాదాలు..



సత్తెనపల్లి ప్రజాపాలన :ఆంధ్రప్రదేశ్ కు అమరావతి రాజధాని కావాలంటే జనసేన -తెలుగుదేశం ప్రభుత్వం రావాలి, పోలవరం పూర్తి కావాలంటే జనసేన -తెలుగుదేశం ప్రభుత్వం రావాలి, ఆంధ్రప్రదేశ్ కు పరిశ్రమలు రావాలంటే జనసేన -తెలుగుదేశం ప్రభుత్వం రావాలి, యువతకు ఉపాధి అవకాశాలు రావాలంటే జనసేన -తెలుగుదేశం ప్రభుత్వం రావాలి, ఆడబిడ్డలపై అరాచకాలు ఆగాలంటే జనసేన -తెలుగుదేశం ప్రభుత్వం రావాలి, ఉపాధి కూలీ వలసలు ఆగాలంటే జనసేన -తెలుగుదేశం ప్రభుత్వం రావాలంటూ నినదించిన జనసేన నాయకులు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

ఆదివారం 05, నవంబరు 2023

## కుల నిర్మూలనకు తొలి అడుగు

కులం, రిజర్వేషన్ మళ్లీ పతాక శీర్షికల్లో ఉంటున్నాయి. షెడ్యూలు కులాల, షెడ్యూలు తరగతుల వారికిబీ సామాజికంగా, విద్యావ్యాసంగాల పరంగా వెనుకబడిన వర్గాల వారికి 'రిజర్వేషన్' సదుపాయం కల్పించాలని రాజ్యాంగ అధికరణలు 15, 16 నిర్దేశించాయి. ఆర్థికంగా బలహీన వర్గాల (ఈపీడబ్ల్యూ) వారికి కూడా 2019లో విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు సమకూర్చారు. 'రిజర్వేషన్' కల్పన ఒక విధానంగా ఉన్నంతవరకు కచ్చితమైన సమాచారం కోసం కులాల జనాభా గణన తప్పనిసరి. రిజర్వేషన్ గందరగోళంలో కుల రహిత సమాజస్థాపన అనే ఆదర్శం క్రమంగా అంతరించిపోతోంది. 'నా కులాన్ని నేను మార్చుకోలేను' అని భారతీయ జనతా పార్టీ నాయకుడు, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ వ్యాఖ్యానించినట్టు మీడియా వార్తలు వెల్లడించాయి. మరాఠా సామాజిక వర్గం వారు రిజర్వేషన్ కోటాకై ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఆయన ఆ వ్యాఖ్య చేశారు. ప్రథమ దృష్టికి ఆ వ్యాఖ్య విమర్శాతీతమైనదిగా కన్పిస్తుంది. నిశితంగా పరీక్షిస్తే ఫడణవీస్ కులం ఎందుకు ఒక సమస్య అయిందని నాకు ఆశ్చర్యం కలిగింది. పేర్లు చెప్పను గానీ కొంత మంది నాయకుల కులం ఏమిటనేది అసంఖ్యాక భారతీయులకు పూర్తిగా అసంగత వ్యవహారం. అయితే కొంత మంది నాయకుల కులం వారి రాజకీయాలకు చాలా ప్రధానమైనది. ప్రజలు ఆ నాయకుల రాజకీయాలను ఎలా పరిగణిస్తున్నారనేది వారి కులంపై ఆధారపడివుంటుంది. ఇది విస్మరించలేని వాస్తవం. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభ్ భాయి పటేల్ ఏ కులంలో పుట్టారని ఎవరైనా ప్రశ్నించినట్టు నాకు తెలియదు. సుభాస్ చంద్రబోస్, రాజేంద్రప్రసాద్ కులం గురించి ఎక్కడైనా చదివిన జ్ఞాపకం నాకు లేదు. వారు మహా నాయకులు, మానవతా ప్రపూర్ణులు. ఏ ఒక్కరూ, చివరకు వారి రాజకీయ ప్రత్యర్థులు సైతం ఆ మేరునగధీరులను ఒక కులానికి పరిమితం చేయరు. అలా చేయడం వారిని నిందించడం, అవమానించడమే అవుతుంది. దురదృష్టవశాత్తు మన భారతదేశంలో ప్రతీ ఒక్కరు ఒక కులంలో జన్మిస్తున్నారు. విద్యావంతులైన చాలా మంది యవజనులు, ముఖ్యంగా నగరాలలో ఇంకెంత మాత్రం ఏ కులం పరంగాను తమ అస్తిత్వాన్ని చాటుకోవడం లేదు. ఒకే కులానికి చెందిన దంపతులు సైతం తమ బిడ్డలు కులాంతర, మతాంతర వివాహాలు చేసుకోవడాన్ని మనఃస్ఫూర్తిగా సమర్థించడం, ప్రోత్సహించడం చేస్తున్నారు. చాలా మంది అనుకుంటున్న దాని కంటే కులాంతర వివాహాలు చాలా పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయి. ఇవన్నీ శుభ పరిణామాలు. ఒక లౌకిక, సమ సమాజ నిర్మాణానికి విశేషంగా దోహదం చేసేవి. భారతీయుల మనస్తత్వంలో కులం ప్రగాఢంగా ఉన్న ఒక గుణ విశేషమని నేను భావిస్తున్నాను. కుల వ్యవస్థ ఎందుకు బలహీనపడడం లేదు? పలు కారణాలు ఉన్నాయి. ప్రత్యామ్నాయ వ్యవస్థలేవీ లేకపోవడమనేది ప్రధాన కారణం. అందరినీ భాగస్వాములను చేసుకునే వ్యవస్థలను మనం నిర్మించుకోవల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఈ ఉమ్మడి వ్యవస్థలు ప్రజల హక్కులను కాపాడాలి. కష్ట సమయాలలో వారిని ఆదుకోవాలి. మరీ ముఖ్యంగా రాజ్యాంగ అధికరణ 14 నిర్దేశించినట్టు చట్టం ముందు అందరూ సమానులే అన్న భరోసా కల్పించాలి. మీ చుట్టూ చూడండి. అటువంటి ఆదర్శ వ్యవస్థలు ఉన్నాయా? లేవు కనుకనే ప్రజలు, ముఖ్యంగా పేదలు, పీడితులు ఒక కులంలో శరణు పొందుతున్నారు. ప్రజల ఆధారిత, ప్రజల ప్రోత్సాహంతో నడుస్తున్న సంస్థలు మన దేశంలో చాలా అరుదు. అటువంటి సంస్థలను నిర్మించేందుకు గాంధీజీ ప్రయత్నించారు. నిర్మించారు కూడా. అయితే ఆయన అనంతరం ఆ సంస్థలు బలహీనపడ్డాయి. క్రమంగా క్షీణించిపోయాయి. మహాత్ముడు అభివృద్ధిపరిచిన సాముదాయక సంస్థలు తమ క్రియాశీలతను, ప్రభావశీలతను కోల్పోయాయి. అహ్మదాబాద్‌లోని సబర్మతీ ఆశ్రమం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను ఒకసారి గమనంలోకి తీసుకోండి. మీకు చాలా వాస్తవాలు తెలిసివస్తాయి. రాజకీయ పార్టీలే అతి పెద్ద స్వచ్ఛంద సంఘాలు, ప్రజాసంస్థలు. విచారకరమైన విషయమేమిటంటే ప్రజలు అంటే సభ్యులు తమ కుల పరమైన గుర్తింపులను రాజకీయ పార్టీలలోకి తీసుకువస్తున్నారు. చాలా మంది రాజకీయ నాయకులు తాము పుట్టిన కులంతో మాత్రమే తాదాత్మ్యం చెందుతున్నారు. ఆ కులానికే కట్టుబడి ఉంటున్నారు. ఇదే దేవేంద్ర ఫడణవీస్‌కు ఎదురైన సందిగ్ధావస్థ. ఆయన లౌకికవాది అని, తన కులంతో గుర్తింపు పొందడానికి ఆరాటపడే వ్యక్తికాదని నేను విశ్వసిస్తున్నాను. అయితే మరాఠా రిజర్వేషన్ గడబిడతో ఇరకాటంలో పడ్డ ఫడణవీస్ దాని నుంచి బయటపడేందుకు 'నేను నా కులాన్ని మార్చుకోలేను' అని అంగీకరించి వుంటారు. కుల శృంఖలాల నుంచి తప్పించుకునేందుకు ఒక వ్యక్తికి అనేక మార్గాలు ఉన్నాయి. కులాన్ని సూచించే వ్యక్తిగత పేర్లను, ఇంటి పేర్లను త్యజించడం మొదటి అడుగు. కుల సంబంధిత సంఘాలు, సంస్థలతో ఎటువంటి సంబంధాలు పెట్టుకోకపోవడం మరో ముందడుగు. సామాన్య పౌరులు ఇలా ముందంజ వేసేందుకు సామాజిక, రాజకీయ నాయకులు మార్గదర్శకులు కావాలి. జాతి గౌరవించే వ్యక్తులను కులపరంగా పరిగణించే ధోరణికి రాజకీయ పార్టీలు స్వస్తి చెప్పాలి. కుల మతాలకు అతీతంగా సకల ప్రజల శ్రేయస్సుకు కృషి చేసినందునే వారు జాతికి గౌరవనీయులు అయ్యారనే వాస్తవాన్ని విస్మరించకూడదు. ఒకరి కులాన్ని 'మార్చుకోవడం' సాధ్యం కాదనే విషయాన్ని నేను ఒప్పుకుంటాను. ఏ కులాన్నీ ప్రత్యేకంగా ప్రోత్సహించకూడదు. సామాన్య పౌరులు ఏదైనా దరఖాస్తులో గానీ, మరేదైనా డాక్యుమెంటులోగానీ తన కులాన్ని పేర్కొనకూడదు. సంబంధిత నిబంధనలను తిరస్కరించి తీరాలి. తన కులస్తులు మాత్రమే ఉండే భవనంలో మాత్రమే కాపుర ముండాలని ఎవరూ ఆరాటపడకూడదు. భిన్నకులాల వారు ఉండే భవన సముదాయంలో మాత్రమే ఉండాలి. జీవన సహచరి/ జీవనసహచరుడిగా భిన్న కులానికి చెందిన వ్యక్తినే ఎంపిక చేసుకోవాలి. తమ బిడ్డలను కూడా అదే రీతిలో గృహస్థు అయ్యేందుకు ప్రోత్సహించాలి. ఆఫీసుల్లో సొంత కులం వారి పట్ల ప్రత్యేక అభిమానాన్ని, ఇతర కులాల వారి పట్ల దుర్భావాన్ని చూపడాన్ని మానుకోవాలి. అందరినీ సమదృష్టితో చూడాలి. ఇవి చాలా సామాన్యమైన చర్యలు. అయితే ఇటువంటి సులభ సాధ్య నిర్ణయాలతో సొంత కులం పరంగా గుర్తింపు పొందాలనే ధోరణులు సమసిపోవని కొంత మంది భావించవచ్చు. ఈ వాదనలో సహేతుకత ఉండవచ్చుగానీ మనం ఎక్కడో ఒక చోట ప్రారంభమవ్వాలి గదా. కుల రహిత సమాజ నిర్మాణానికి నేను సూచించిన చర్యలు తప్పక దోహదం చేస్తాయి. బాబా సాహెబ్ అంబేడ్కర్ 'కుల నిర్మూలన' అనే శీర్షికన ఒక ప్రసంగాన్ని సిద్ధం చేసుకుని కూడా వెలువరించలేకపోయారు. అయితే కులాన్ని అంత సునాయాసంగా, సత్వరమే రూపుమాపడం ఎంతకష్టమో బాగా తెలిసినవారు ఆయన మినహా మరెవ్వరు లేరు. కుల వ్యవస్థను నిర్మూలించలేకపోవచ్చుగానీ కుల–గుర్తింపు, కుల–బాంధవ్యాన్ని నిరంతర కృషి ద్వారా బలహీనపరచడం సుసాధ్యమే. సామాన్య పౌరులు, సామాజిక, రాజకీయ నాయకులు దృఢ సంకల్పంతో పూనుకుంటే భారతీయ సమాజంపై కుల ప్రభావం నిశ్చితంగా తగ్గుముఖం పడుతుంది. ఇది ఒక భావవాది జీవన దృక్పథమే అయితే అటువంటి ఆదర్శవాదిగా ఉండేందుకు నేను సంతోషిస్తాను.

# భారతదేశంలో సంపదకు దళిత స్త్రీయే మూలశక్తి

ప్రపంచ వ్యాప్తంగా స్త్రీ కర్షకుల అసమానతల మీద పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది, పోరాటం జరుగుతుంది. నిజానికి అనాది కాలం నుంచి ప్రధానమైన అసంఘటిత శ్రామికులుగా వున్నారు. వారు కేవలం శ్రామికులే కాదు వారు ఉత్పత్తి శక్తులు కూడా. అయితే వారిని రాను రాను పురుషాధిపత్యంలో అన్ని రంగాల్లోను తొక్కివేసారు. నిజానికి మానవాళి చరిత్రలో జరిగే మార్పులన్నీ స్త్రీలు ఉత్పత్తికి దగ్గరయ్యే క్రమంతోనే ముడిపడి వున్నాయి. పురుషులతోనూ, తన పిల్లలతోనూ, తల్లిదండ్రులతోనూ స్త్రీకుండే సంబంధ బాంధవ్యాలే మానవాళి చరిత్ర. స్త్రీలకూ, పురుషులకూ మధ్య వ్యక్తమయ్యే ఐక్యత, ఘర్షణలో సామాజిక సంబంధాలు ఒకసారి మనం చరిత్ర పూర్వ యుగానికి వెళితే స్త్రీ పురుషుణ్ణి తానే ఎన్నుకునేది. ఉత్పత్తిలో తనకు సహకరించే పురుషుణ్ణి స్త్రీ ఎన్నుకునేది. ఈ విధమైన పద్ధతి భారత సమాజంలో ఆర్యులు రాకపూర్వం వుండేది. ఆర్యులు వచ్చాక ఉత్పత్తి రంగం నుండి తప్పించి బానిసత్వంలోకి నెట్టారు. వేదకాలంలో తమ వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకునేందుకు స్త్రీలు పురుష సమాజంతో ఘర్షణ పడ్డారు. జె.కెనడీ అన్నట్లు "వేదాల్లో చిత్రించిన సమాజం పితృస్వామిక సమాజం. అప్పటికే పూజారి వర్గం, యుద్ధ వీరుల వర్గం రూపొందాయి. పశువుల మందలపైన స్వంత హక్కులు ఏర్పడ్డాయి. కులీన సంస్కృతి రూపొందింది. ఆది సమాజం నుండి స్త్రీ గణనాయికగా సామాజిక శ్రామిక శక్తిగా అసమానమైన సంపద పంపిణీదారునిగా వేలాది సంవత్సరాలు సమసమాజ భావనతో సమాజాన్ని నడిపించింది. హెన్రీ మోర్గాన్ 'తన ప్రాచీన సమాజంతో ఈ సమాజ పరిణామ క్రమాన్ని విశ్లేషించారు.' ఇకపోతే దళిత స్త్రీల సాంఘిక శ్రమ ఏవిధంగా భారతదేశ నిర్మాణానికి తోడ్పడుతుందో గమనిస్తే, భారతీయ సమాజం దళిత స్త్రీలకు ఎంతగా ఋణపడి వుంటుందో మనం అర్థం చేసుకోగలం. అప్పుడే దోపిడి వర్గం ఈ స్త్రీలకు ఎంతగా కృతజ్ఞత చూపాలో కూడా మనకు అవగతమవుతుంది. ప్రధానంగా వ్యవసాయ కార్మికులైన దళిత స్త్రీలు ఊరి బయట పూరి గుడిసెల్లో తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. పోషకాహార లోపం వల్ల బలహీనులై కనీసం వృద్ధాప్యంలో తమను పోషించటానికి ఒక్క బిడ్డయినా మిగలాలనే ఆశతో అనేకమంది బిడ్డలకు జన్మనిచ్చి రక్తహీనతతో దళిత స్త్రీలు మరింత బలహీనులౌతున్నారు. పగలంతా చెమటోడ్చి పొలాల్లో పనిచేస్తే దళిత స్త్రీలకు కేవలం 50 రూపాయల కూలి మాత్రమే లభిస్తుంది. నూకలు కొనడానికి కూడా ఆ డబ్బు చాలదు. గంజి బువ్వలో మిరపకాయలు నంచుకొని తినడం వల్లే దళిత స్త్రీలు పోషకాహార లోపానికి గురౌతున్నారు. మాతృ హృదయం గల దళిత స్త్రీలు భర్తకు పిల్లలకు వడ్డించిన తరువాతే కుండ అడుగునున్న మెతుకులు తింటున్నారు. పరగడుపుతో పనికెళ్ళే సందర్భాలు ఎక్కువ వుంటాయి. జీవన భద్రతలేదు. పని ప్రదేశాల్లో అరాచకాలు జరుగుతున్నాయి. అద్దంకి, కొరిసెపాడు, మేదరమెట్ల, రావినూతల, ఇంకొల్లు, తిమ్మసముద్రం, కారంచేడు,, పర్చూరు, కుంకలమర్రు, చినగంజం, బుర్రలవారిపాలెం, పాపాయిపాలెం, వేటపాలెం, జాండ్రపేట, అక్కాయిపాలెం, ఈపురుపాలెం, ఓడరేవు, స్వర్ణ, అల్లూరు, టంగుటూరు, కందుకూరు ఇలా బాపట్ల, ప్రకాశం జిల్లాలో దళిత స్త్రీలు దూరాలు దూరాలు ప్రయాణం చేసి టి.సి.లతో వేధింపులకు గురౌతున్నారు. వాళ్ళు సంపాదించిన డబ్బులు టి.సి.లు లాక్కుంటున్నారు. ఒక్కొక్క ఆటోలో పని నిమిత్త బయలుదేరి 20 మందికి పైగా ఆటోలు ఎక్కి దూర ప్రయాణం చేస్తున్నారు. తెల్లవారు జామున యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. అర్థరాత్రులు యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. ఒక్కొక్కసారి ప్రమాదాలు జరిగి వికలాంగులుగా వుంటున్నారు. శ్రామిక స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించమని సామాజిక ఉద్యమాలు నివేదించినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఇకపోతే 2018-19 పరిస్థితులపై పీఎల్ఎఫ్ఎస్ నివేదికతో సరిపోల్చితే పని ప్రపంచ ముఖచిత్రం ఎలా మారిందో అర్థమవుతుంది. 2018-19లో 50 శాతంగా వున్న ఎల్ఎఫ్‌పీఆర్ 2022-23 నాటికి 58 శాతానికి పెరిగింది. అలాగే డబ్ల్యూపీఆర్ 35 శాతం నుంచి 41 శాతానికి చేరుకుంది. ప్రస్తుత పీఎల్ఎఫ్‌పీఆర్ 25 శాతం నుంచి 37 శాతానికి, డబ్ల్యూపీఆర్ 18 శాతం మంది ఆధారపడగా వేతనజీవులుగా 24 శాతం మంది, కాజువల్ వర్కర్లుగా 24 శాతం



మంది వున్నారు. అదే 2022-23లో స్వీయ ఉపాధిపై ఆధారపడే మహిళలు 53 శాతం (2018-19) నుంచి 65 శాతానికి (2022-23)కి పెరిగితే రెగ్యూలర్ మహిళా ఉద్యోగులు 22 శాతం నుంచి 16 శాతానికి తగ్గారు. క్యాజువల్ ఉద్యోగులు 25 శాతం నుంచి 19 శాతానికి తగ్గిపోయారు. యజమానులుగా వుండే మహిళలు 23 శాతం నుంచి 28 శాతానికి పెరిగితే జీతాలు లేని పనివారి వాటా 31 శాతం నుంచి 38 శాతానికి చేరుకుంది. అదే పురుషులలో ఈ శాతాలు కాస్త భిన్నంగా వున్నాయి. స్వీయ ఉపాధి పొందే పురుషులు ఈ ఐదేళ్లలో 52 శాతం నుంచి 54 శాతానికి పెరుగగా యజమానులు 44 శాతం నుంచి 44.3 శాతానికి, జీతాల్లేని సహాయకులు 7.6 శాతం నుంచి 9.3 శాతానికి పెరిగారు. వ్యవసాయంపై ఆధారపడే కార్మికుల వాటా 41 శాతం నుంచి 43 శాతానికి, నిర్మాణరంగ పనులపై నమ్ముకునే వారి వాటా 12 శాతం నుంచి 13 శాతానికి పెరిగాయి. ఈ రెండు రంగాల్లో తక్కువ జీతాలు వుండి, కొద్ది కాలమే పని దొరకడం, ఉద్యోగభద్రత లేకపోవడం వంటి పరిస్థితులు వున్నాయి. అడ్మినిస్ట్రేటివ్, వ్యక్తిగత సేవలకు, విద్య, ఆరోగ్యానికి సంబంధించిన ఉద్యోగాలు వుండే తయారీ రంగం, హోటళ్లు, రవాణా, కమ్యూనికేషన్ రంగాల్లో ఉద్యోగావకాశాలు పడిపోవడాన్ని బట్టి ఆర్థిక వ్యవస్థపై ప్రభావం అంచనా వేయొచ్చు. శ్రామిక స్త్రీ ఈ దేశానికి ఊపిరి. శ్రామిక స్త్రీ కన్నీరు పెడితే భూమి బద్ధలౌతుంది. అందులో దళిత స్త్రీలు నాట్లువేసి, కోతలు కోసి, కలుపులు తీసి పంట భూములకు వన్నె తెచ్చినవారు. వాళ్ళు ఈ రోజు దుఃఖంలో వున్నారు. మరొక ప్రక్క ప్రపంచ వ్యాప్తంగా 186.5 కోట్ల మంది పేదవారున్నారు. మరొక ప్రక్క భారతదేశం, పాకిస్తాన్‌తో కూడిన దక్షిణాసియా ప్రాంతంలో వున్నారని నివేదికలు చెప్పుతున్నాయి. 38 శాతం ఆఫ్రికాలో సహారా ఎడారిలో పేదలు వున్నారు. నిజానికి ఈ మధ్య కాలంలో స్త్రీ కుల అణచివేతకు సంబంధించి అనేక పరిశోధనలు వెలువడం ఎంతో మేలుకరమైన అంశం అందువలన ప్రపంచం మొత్తం స్త్రీల సామాజిక, ఆర్థిక, ఆరోగ్య, విద్యా విధానాల్లోని అణచివేతలకు సప్రమాణత లభిస్తుంది. పాలకవర్గాలు రాజ్యాధికారంలో భాగం ఇస్తాం అంటూ ప్రగల్భాలు పలుకుతున్నాయి. అసలు వాస్తవ విషయాలు అతి ధారుణంగా ఉన్నాయి. ఒకసారి ఆ విశ్లేషణలు చూద్దాం.. స్త్రీ, పురుషుల మధ్య ఉపాధి, ఆదాయాలలో వ్యత్యసాలకు సంబంధించిన 200 సంవత్సరాల రికార్డులను విశ్లేషించి... మహిళా కార్మికులను గురించి నోబెల్ బహుమతీ గ్రహీతలు కూడా ఎంతో ఆసక్తికర విషయాలు బయట పెట్టాయి. 2026వ సంవత్సర బహువిధ పేదరిక సూచీని నీతి ఆయోగ్ ఇటీవల వెలువరించింది. విద్య, వైద్యం, జీవన ప్రమాణాలు వంటి 12 అంశాల ఆధారంగా ఈ సూచీ రూపొందుతుంది దాని ప్రకారం 2015-16లో 25 శాతం వున్న బహువిధ పేదరికం 2019-21 నాటికి 15 శాతానికి తగ్గింది. ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశాలలో పేదరిక నిర్మూలనలో మంచి పురోగతి కనిపించింది. బీహార్‌లో 34 శాతం, జార్ఖండ్‌లో 28.8 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 23 శాతం, మధ్యప్రదేశ్‌లో 21 శాతం, అస్సామ్‌లో 19 శాతం, చత్తీష్‌గఢ్‌లో 16 శాతం మేర బహువిధ పేదరికం తగ్గింది. అయితే, ఈ రాష్ట్రాల్లో పేదరికం జాతీయ సగటు కన్నా ఎక్కువే. ప్రపంచంలో పనిచేసే జనాభాలో మూడింట రెండొంతుల మంది అసంఘటిత రంగంలోనే వున్నారన్నది అంతర్జాతీయ కార్మిక సంఘం అంచనా. వీరు లాటిన్ అమెరికా, సహారా ఎడారి దిగువ దేశాలు, దక్షిణాసియా దేశాల్లోనే ఎక్కువగా వున్నారు. అసంఘటిత కార్మికుల్లో 58 శాతం మహిళలే. పురుషులతో పోలిస్తే వారి వేతనాలు తక్కువ. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకూ గురవుతున్నారు. డిజిటల్ వేదికల ద్వారా ఉపాధి పొందేవారిని ప్లాట్‌ఫామ్ కార్మికులని అంటారు. అసంఘటిత రంగంలో వీరిని కొత్త వర్గంగా పరిగణిస్తున్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వ్యవస్థలు వచ్చిన తర్వాత ఐటీ రంగంలో యువతులు ముమ్మరంగా ప్రవేశించారు. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, ఇంగ్లాండ్ దేశాల్లో ఈ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంస్థలు ఎక్కువగా వున్నాయి. వాళ్ళు భారతదేశ యువతుల దగ్గర మేధస్సును కొనుక్కొంటున్నారు. సూర్యుడు, చంద్రుడు ఒకరు చుట్టూ ఒకరు తిరిగే క్రమంలో ఆయా దేశాల ప్రకారం కాలమానాలు మార్పు చెందుతూ వుంటాయి. ఇక్కడ బెంగుళూరులో అమెరికన్ కంపెనీలో పనిచేసే అమ్మాయి అక్కడి పగటి పూట పనిచేసే కంపెనీకి మార్పులో ఇక్కడ ఆ అమ్మాయి రాత్రిపూట పనిచేయాల్సి వస్తుంది. అలాగే ఢిల్లీ, బాంబే, హైదరాబాద్, మంగుళూరు, కొచ్చిన్‌లో పనిచేసే ఐటీ కంపెనీలకు కొన్ని వేలమంది భారతీయ యువతులు రాత్రివేళల్లో పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా అనేకమంది యువతులు, యువకుల ద్వారా అనేకమైన నైతిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఐటీ కంపెనీలు ఎప్పుడు పడితే అప్పుడు వారి వెసులుబాటును బట్టి పనిలో నుండి తీసేస్తున్నారు. అప్పటికే వారికి వెహికల్ లోన్, హౌజింగ్ లోన్, పెళ్లి దారీ కోసం చేసిన అప్పులు వారిని వేధిస్తున్నాయి. కొంతమంది ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భాలు కూడా వున్నాయి. స్మార్ట్‌ఫోన్ విప్లవం ద్వారా వీరు పరిమితకాల పనులు చేయగల్గుతున్నారు. ఈ తరహా కార్మికులను గిగ్ వర్కర్లు అంటారు. భారత్‌లో గిగ్ వర్కర్ల సంఖ్య 80 లక్షలకు చేరింది. యువజనులు, వలస వచ్చిన వారు ఈ తరహా ఉద్యోగాలను ఆశ్రయిస్తున్నారు. వీరు పని పరిస్థితులు మెరుగుపడాలని, ఆరోగ్య బీమా, ఫించన్ సౌకర్యాలు అందించాలని ఆర్థికవేత్తలు సిఫార్సు చేస్తున్నారు. గిగ్ వర్కర్లలో 61.9 శాతానికి రేషన్ కార్డులున్నాయి. కేవలం 12.2 శాతానికే ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా సౌకర్యం ఉంది. 11.1 శాతానికి రాష్ట్రస్థాయి ఆరోగ్య బీమా వుంది. 7.1 శాతం ఇశ్రమ్ పోర్టల్‌లో నమోదయ్యారు. నాలుగు శాతం అటల్ పెన్షన్ పథకంలో చేరారు. సామాజిక భద్రత అంటే ఫించన్, ఆరోగ్య భీమా సదుపాయాలు రెండూ వుండడం. దీన్ని ఎవరు కల్పించాలనేది చిక్కు ప్రశ్న. ప్రభుత్వమా లేక డిజిటల్ ప్లాట్‌ఫామ్ కంపెనీలా? ప్లాట్‌ఫామ్ కంపెనీల నుంచి కొంత రుసుము వసూలు చేసి ప్రభుత్వం నడిపే సంక్షేమ నిధిలో జమ చేయాలి. గిగ్ వర్కర్లకు నైపుణ్య శిక్షణకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడానికి ప్లాట్‌ఫామ్ కంపెనీలు జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థతో కలిసి సాగాలి. గిగ్ వర్కర్లకు పురపాలక సంస్థలు ఆరోగ్యసేవలు అందించాలి. దేశంలోనే తొలిసారిగా రాజస్థాన్ ప్రభుత్వం గిగ్ వర్కర్ల నమోదు, సంక్షేమానికి బిల్లు తెచ్చి వారికి సామాజిక భద్రత కల్పిస్తోంది. వారి సేవలను అందుకొనే వినియోగదారుల నుంచి కొంత రుసుము వసూలు చేసి, ఆ మొత్తాన్ని సంక్షేమనిధితో జమ చేయాలని బిల్లు ప్రతిపాదిస్తోంది. ప్రతి రైడ్‌కు వినియోగదారుడి నుంచి రెండు శాతం సెస్సు వసూలు చేసి గిగ్ వర్కర్లకు ఆరోగ్య ప్రమాద బీమా, ఫించన్ సౌకర్యం, కల్పించడానికి మలేషియా, థాయ్‌లాండ్ చట్టపరమైన ఏర్పాట్లు చేశాయి. భారతదేశం కూడా గిగ్ అసంఘటిత, గిగ్ వర్కర్లకు పటిష్ఠమైన, ఆరోగ్య ఫించన్ సదుపాయాలతో సామాజిక భద్రతా వ్యవస్థను ఏర్పరచాలి. ఈ రోజున ప్రపంచంలో అనేక దేశాలలో జి.డి.పి. రేటు తగ్గిపోవడానికి కారణం స్త్రీ శ్రమకు తగిన వేతనం ఇవ్వకపోవడం. స్త్రీ అందునా కార్మిక స్త్రీ, కర్షక స్త్రీ ఈనాటికి అనేక త్యాగాలతో ప్రపంచానికి ఆయువులు పోస్తుంది. అటువంటి స్త్రీ రక్తలేమితో శక్తి హీనంగా కరువు కాటకాలతో అల్లాడిపోతుంది. ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యాధిపత్యం పెట్టుబడిదారీ వ్యవస్థ భూస్వామ్య వ్యవస్థ, పురుషాధిపత్యం స్త్రీని ఇంకా బలహీనంగా చూస్తుంది. ఇంకా అనేక రంగాల్లో దోచుకుంటుంది. అవమానం చేస్తుంది, దాడులు చేస్తుంది. ఈ దోపిడి అంతం కావాలంటే డా।। బి.ఆర్. అంబేద్కర్, మహాత్మాపూలే ఆలోచనలతో ముందుకు సాగాలి. డా।। బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ స్ఫూర్తిని అందుకోవాలి. కుల,మత బేధాలు లేని పితృస్వామ్య దృక్పథంతో, ఆత్మ గౌరవంతో ముందుకు వెళ్ళవలసిన చారిత్రక సందర్భం ఇది. లేకుంటే భౌతికంగా సంకెళ్ళు తెగినట్టు కనపడినా, అంతర్గతంగా ఆ సంకెళ్ళు మరింత బిగుసుకుంటాయి. సంకెళ్ళు తెంచుకోవాల్సింది స్త్రీలే, ఎవరోకాదు. స్త్రీలు ఆత్మగౌరవ పోరాట పతాకాన్ని ఎగరవేయాలి. ఈ శతాబ్దపు శక్తివంతులు స్త్రీలే.



డాక్టర్ కత్తి పద్మారావు.

# యూనివర్సిటీల ఉద్యోగాల భర్తీ లో పారదర్శకత పాటించాలి




కడప : రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ ల అసిస్టెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది అని ఈ ప్రక్రియ పారదర్శకంగా జరపాలని, ఏపిపిఎస్సీ ద్వారా ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు శనివారం ఉదయం స్థానిక సుందరయ్య భవనం నందు డివైఎఫ్ఐ పట్టణ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ...... ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 3220 పోస్టులకు యూనివర్సిటీ ఉద్యోగాలను భర్తీ చేస్తామని నోటిఫికేషన్ ఇచ్చి యూనివర్సిటీలకే ఆ భర్తీ ప్రక్రియను అప్పగించడం జరిగింది. రాష్ట్రస్థాయిలో రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఏపీపీఎస్సీ ద్వారా గత ప్రభుత్వం భర్తీ ప్రక్రియను అప్పజెప్పితే ఈ ప్రభుత్వం ఆయా యూనివర్సిటీల కే భర్తీ బాధ్యతలు ఇవ్వడం అనేది అనేక అనుమానాలకు దారితీస్తుంది.కేవలం అర్హత కోసం మాత్రమే పరీక్షలు నిర్వహిస్తాము ఇంటర్వ్యూల ద్వారా 1:4 పద్ధతిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల భర్తీ చేపడతామని అందులో ఇప్పటికే కాంట్రాక్ట్ బేస్ కింద పని చేస్తున్న టీచింగ్ అసిస్టెంట్లకు 10 మార్కులు కలిపి వారికి ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పడం వేలాదిమంది నిరుద్యోగులకు నష్టం చేకూర్చే విధంగా ఉందని అన్నారు.దీని ద్వారా ఏకపక్షంగా అక్రమ మార్గాలలో కొంతమందికి న్యాయం చేసేటట్లు భర్తీ ప్రక్రియ ఉందని అన్నారు.గతంలో రాష్ట్రము లో కొన్ని యూనివర్సిటీలలో అక్రమ నియామకాల్లో పోస్టులు భర్తీ జరిగిన సంఘటనలు వున్నాయని అన్నారు.దీని ద్వారా రాజకీయ అండదండలు వున్న వారికే పోస్టులు దక్కుతాయని నిరుద్యోగుల్లో అనుమానాలు ఉన్నాయని అన్నారు. వెంటనే బీహార్ తరహా ఒక ప్రత్యేకమైనటువంటి బోర్డు ద్వారా లేక %ఖజూజూం౩% ద్వారా అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ,గంగనపల్లి నాగార్జున ,ఉపాధ్యక్షులు ఆంజనేయులు ,ట్రెజరర్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ తెలుగు ప్రజా పార్టీని ఆదరించండి

**పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య**




ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో స్వాతంత్రం వచ్చే 76 సంవత్సరాలు దాటిన ఎస్సీ ఎస్టీ బీసీలకు తగిన ప్రాధాన్యత లేదని రెడ్లు కమ్మ కులస్తులే రాజ్య పాలన చేశారని అత్యధిక జనాభా గల బీసీల నుండి సీఎంను ఎందుకు చేయకూడదు ప్రజాస్వామవాదులు బీసీ నాయకులు ఆలోచించాలని ఆయన అన్నారు ఒకసారి బిసి కులస్తుల నుండి సీఎం చేయుటకు ఆల్ తెలుగు ప్రజా పార్టీ ముందుకు వచ్చిందని అందరూ గౌరవించి బీసీ నుండి సీఎం చేయుటకు తోడ్పడాలని అన్నారు ఆల్ తెలుగు ప్రజా పార్టీ మేనిఫెస్టో అద్భుతంగా ఉందని అన్ని వర్గాలకు అన్ని కులాలకు చేదోడుగా ఉండే విధంగా మేనిఫెస్టో ఉందని మేనిఫెస్టో వల్ల పేద బడుగు బలహీన వర్గాల చెందినవారు నిర్భయంగా రాజకీయపరంగా ఆర్థికపరంగా సామాజికపరంగా ముందుకు సాగేదానికి వీలుందని అన్నారు ముఖ్యంగా పేదవానికి కావాల్సింది కూడు గుడ్డ నీడ ఈ మూడింటిని ఆల్ తెలుగు ప్రజా పార్టీలో ముందు ఉంటాయని ముఖ్యంగా పేద బడుగు బలహీన విద్యార్థులకు ఎల్కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందించే పథకం రూపొందడం మన అదృష్టంగా భావించాలని అదేవిధంగా అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఉచిత వైద్య సౌకర్యం అందుబాటులో విధంగా ఉండుట మేనిఫెస్టోలో పొందుపరచడం గర్వించతగిస్తేమని ప్రతి పేదవారికి ఆర్థికంగా అభివృద్ధి మార్గంలో పయనించుటకు వడ్డీ లేకుండా రుణాలు ఇవ్వడం సంతోషిదాయకమని విద్యార్థులకు అమ్మ ఒడిలాంటి పథకం కుటుంబంలో పిల్లలందరికీ వర్తించే విధంగా ఉంటుందని దీన్ని మనమంతా ఆదరించాలని అందుకు ఆల్ తెలుగు ప్రజా పార్టీ త్వరలో మీ ముందుకు రాబోతుందని మీ ఆదిరాభిమానాలు సహాయ సహకారాలు తోడ్పాటు అవసరమని ఈసారి ఆంధ్రప్రదేశ్లో బీసీ అభ్యర్థిని సీఎం చేసిదానికి ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు ప్రతి వ్యక్తి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు ఎస్సీల నుండి ఎస్టీలనుండి మైనార్టీ నుండి బుద్ధిష్టు నుండి బీసీ సీఎం కావాలని కోరుకుంటున్నారని ఈ విషయంలో మీ అమూల్యమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు త్వరలో ఆల్ తెలుగు ప్రజా పార్టీ మీ ముందుకు రాబోతుందని.. పార్టీ రాష్ట్రంలో 175 స్థానాల్లో పోటీ నిలపెట్టడానికి ప్రణాళిక తయారు జరుగుతుందని అందుకు ప్రతి ఎస్సీలు ఎస్సీలు బీసీలు మైనార్టీలు బుద్ధిస్టులు ఏకం కావాలని కులమతాలకతీతంగా మన జెండా మనం మోసుకోవాలని మన ఓట్లు మనం వేసుకొని మన అభ్యర్థిని రాజ్య పాలకులు చేయాలని పిలుపునిచ్చారు

# మహానుభావులు మరణించిన విగ్రహాల ఏర్పాటు ద్వారా జీవించే ఉంటారు: మాజీ మంత్రి,ఎమ్మెల్యే కొడాలి నాని



గుడివాడ : మహానుభావుడు కైకాల సత్యనారాయణ మరణించిన, విగ్రహ ఏర్పాటు ద్వారా చిరకాలం జీవించే ఉంటారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. శనివారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం సెంటర్లో కాపు సేవా సమితి, పట్టణ కళాకారుల సంఘంల ఆధ్వర్యంలో పది అడుగుల మాజీ ఎంపి, సీనినటుడు కైకాల సత్యనారాయణ కాంస్య విగ్రహ నిర్మాణానికి కాపు సంఘ నేతలు, కళాకారులతో కలిసి ఎమ్మెల్యే కొడాలి నాని భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడతూ మన ప్రాంతవాసి అయిన కైకాల సత్యనారాయణ మహానుభావుడన్నారు. ఎటువంటి పాత్రనైనా అవలీలగా నటిస్తూ నవరస నట సార్వభౌముడుగా సినీ రంగంలో శిఖరాగ్రాన నిలిచిన కైకాలతో తనకు ఎంతో సాన్నిహిత్యం ఉందన్నారు. కౌతవరంలో జన్మించిన కైకాలకు గుడివాడ ప్రాంత మంటే ఎంతో మమకారమని, మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడిగా పనిచేసిన 13 నెలల కాలంలో గుడివాడ అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాపు సేవా సమితి అధ్యక్షుడు నల్లగంచు రాంబాబు, పట్టణ కాపు సంఘ పెద్దలు పాలేటి చంటి, పొన్నూరు రామకృష్ణ, ఆళ్ల చెన్నకేశవరావు, పంచకర్ల వెంకట్, సుంకర గాంధీ, గోళ్ల సోమేశ్వరరావు, అడబాల అప్పారావు, తోట శివాజీ, ఎస్ఎస్ నాయుడు, వెంపల అప్పారావు, సాయన రాజేష్, యర్రపోతు అర్జున్, డాక్టర్ ఆర్కే, వీరిశెట్టి నరసింహారావు, కళాకారులు వంగా వంశీ, నరహరిశెట్టి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ మండలంలోని మహిళాలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ తరగతులు



గుడివాడ : స్థానిక ఎంపిడివో కార్యాలయంలో శనివారం రూరల్ మండలంలోని మహిళలుకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమన్ని ఎంపిపి గద్దె పుష్పరాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మొదటి బ్యాచ్ 20 మందికి 15 రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనతరం బ్యాచ్ లుగా శిక్షణ నిర్వహిండం జరుగుతుందన్నారు. ఈ శిక్షణకు 18 సంవత్సరాలవయస్సు నుండి 35సంవత్సరాలలోపు వయసున్న వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందవకాశాన్ని రూరల్ మండల మహిళాలు సద్వినియోగం చేసుకోవలని కోరారు. ఈ కార్యాక్రమంలో ఎంపిడివో వెంకటరమణ, జడ్పీటీసీ గోళ్ళ రామకృష్ణ ,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు తోట నాగమున్నిమా, వైసిపి నాయకలు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మూడవ రోజుకు రిలే నిరాహార దీక్ష




సత్తెనపల్లి ప్రజాపాలన : జనసేన సత్తెనపల్లి నియోజకవర్గ నేత బొర్ర వెంకట అప్పారావు గారి ఆధ్వర్యంలో జరుగుతున్న జనసేన–తెలుగుదేశం సంకల్ప పాదయాత్రను పోలీసులు అడ్డుకున్న క్రమంలో సత్తెనపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో మూడవ రోజు చేపట్టిన రిలే నిరాహార దీక్ష కొనసాగింది. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కటికం అంకారావు, గురజాల నియోజకవర్గ నాయకులు, తాడికొండ నాయకులు సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు, వివిధ పార్టీల నాయకులు బొర్రా అప్పారావుకి పూలమాలలు వేసి ఆయన చేస్తున్న రిలే నిరాహార దీక్షకు తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జనసేన సత్తెనపల్లి నియోజకవర్గ నేత బొర్రా వెంకట అప్పారావు మాట్లాడుతూ..లిపాదయాత్రకు పరిమిషన్ ఇచ్చి మళ్లీ నాకు ప్రాణహాని ఉందంటూ పాదయాత్ర నిలిపివేశారు. దానికి నిరసనగా సత్తనపల్లి పార్టీ కార్యాలయంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నాను. నేటికి రిలే నిరాహార దీక్ష మూడో రోజుకు చేరింది. మేము మూడు రోజుల నుంచి రిలే నిరాహార దీక్ష చేస్తున్నా అంబటి రాంబాబు దున్నపోతు మీద వాన వడ్డట్టు కూడా లేదు. ప్రజాస్వామ్యంలో ఎవరు హక్కులు వాళ్ళు పొందగలిగేలాగా ఉండటం లేదు. మేము దైవ సన్నిధి చేరటానికి మాత్రమే పాదయాత్ర చేస్తున్నాం. మేము అసభ్య డాన్సులు కోసం, సంక్రాంతి డ్యాన్స్ ల కోసం అనుమతి అడగటం లేదు. గాజు గ్లాసు మీ గుండెల్లో గుచ్చుకుంటదనే భయంతో ఆపారు. మీరు వికృత ఆనందం పొందుతున్నారు రాంబాబు .పవన్ కళ్యాణ్,అంబటి రాంబాబు మీద నన్ను రాంబాణంగా వదిలారు. పవన్ కళ్యాణ్ ను తిట్టడం వృత్తిగా, పనిగా పెట్టుకున్నావ్. గెలిచినాక ఏం పని చేసావ్ అని వేము నిన్ను ప్రశ్నిస్తాం. నువ్వు ఓట్లు అడగటానికి వచ్చినప్పుడు ప్రతి గ్రామంలో జనసేన మిమ్మల్ని ప్రశ్నిస్తుంది. నాలుగు రోజులు పాదయాత్ర ఆపుతావు కోర్టు దగ్గరనుంచి అనుమతి తెచ్చుకొని పాదయాత్ర కొనసాగిస్తా. మేము ఎలాంటి అసాంఘిక,దౌర్జన్య కార్యక్రమాలకు చెయ్యటానికి అనుమతి అడగటం లేదు. రాంబాబు వచ్చిన,పోలీసులు,ఎవరొచ్చినా ఈ పాదయాత్రను అడ్డుకోలేరు మేము పాదయాత్ర కొనసాగిస్తాం. అంబటి రాంబాబు గారూ ఇంకొక ముఖ్య విషయం మీరు తెలుసుకోండి మీకు కావాల్సిన వాటికి కరువు లేదోమో గాని, ప్రజలందరికీ విపరీతమైన కరువు వచ్చింది. పంటలన్నీ ఎండిపోయి రైతుల అహర్నిశలు కష్టపడుతున్నారు. రైతులు నీళ్ల కోసం పైపులతో, ట్రాక్టర్లతో నీళ్లు తెచ్చు కొని అనేక కష్టాలు పడుతున్నారు. మీకు వారి కష్టాలు కనబడటం లేదు. మీకు మాత్రం కరువు లేదు. పంటలు పండక, పశువులకు మేత లేకపోతే వాటిని కరువు అంటారు. కనీసం గ్రామాల్లో తిరిగి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వలకు తెలియజేసి కరువు ప్రాంతాలనన్న ప్రకటించండి.

జనసేన ఉమ్మడి గుంటూరు ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు మాట్లాడుతూ...


గత నెల 24న పోలీసు వారి ఓరల్ అనుమతితో సంకల్ప యాత్ర ప్రారంభించాము. నాలుగైదు రోజులు విరామం తర్వాత అనుమతులతో 1 వ తేదీ పాదయాత్ర కొనసాగించాము. ఒకటో తారీకు పాదయాత్ర చేసుకొమని అనుమతి ఇచ్చారు. 1 తేదిన పాదయాత్ర చేశాం కానీ ఆరోజు ఆపలేదు. అధికార పార్టీ వత్తిళ్లతో రెండో తారీకు పాదయాత్ర అడ్డుకున్నారు. గ్రామాల్లో సమస్యలు అనేకం ఉన్నాయి, మోక్కు పెరుతో పాదయాత్ర చేస్తున్నప్పటికీ,ప్రజా సమస్యలు బయటకు తీసుకొచ్చి అధికారుల దృష్టికి తీసుకొద్దామని. ప్రజా శ్రేయస్సు కోసం పాదయాత్ర చేపట్టాము. ప్రజా కంటకులు పాదయాత్ర అడ్డకుంటున్నారు. అంబటి రాంబాబు జనసేన పార్టీ ఎదుగుదల ఓర్చుకోలేక పోలీసులతో కుట్ర చేస్తున్నారు. పెదకూరపాడు నియోజకవర్గం, ఇంకా అనేక నియోజకవర్గల నుంచి వచ్చి మాకు సంఘీభావం తెలియజేస్తున్నారు. నేడు గురజాల నియోజకవర్గ మిత్రులు, తాడికొండ నియోజకవర్గ నుండి వచ్చి సంఘీభావం తెలియజేశారు. భవిష్యత్తులో ప్రజాస్వామ్యబద్ధంగా చేసే పోరాటాలకు మీరు మద్దతు ఇవ్వాలని కోరుకుంటున్నాను.

ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కటికం అంకారావు మాట్లాడుతూ..

ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య బద్ధంగా ఉండటం రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు. కానీ ప్రభుత్వాలు వాటిని కాల రాస్తున్నాయి. పాదయాత్రకు అధికారపార్టీ అడుగడుగున ఆటంకాలు సృష్టిస్తున్నారు. ఇక్కడి సీఐ,ఎస్ఐలు పర్మిషన్ ఇచ్చి ఒకరోజు పాదయాత్ర చేయించి తర్వాత రోజు అడ్డుకున్నారు. దీని వెనక వైసిపి కుట్రఉంది. నిజంగా అలాంటి సంఘటనలు జరిగి మీకు రిపోర్టు ఉంటే మీరు రక్షణ కల్పించాలి కదా. ఈ నియోజకవర్గ నాయకులు అంబటి రాంబాబు గారికి ప్రాణహాని ఉందేమో కానీ మాకు కాదు. ఖమ్మంలో అతనిపై దాడి చేసే కార్యక్రమం చేశారు. ముఖ్యమంత్రికి మేము విన్నవించుకుంటున్నాము అదొకటే అంబటి రాంబాబుకు సెక్యూరిటీ కల్పించండి. పూర్తి పర్మిషన్లతో పాదయాత్ర కచ్చితంగా చేస్తాము, ఏ పోలీసులైతే అడ్డుకున్నారో వాళ్ల సెక్యూరిటీతో పాదయాత్ర కొనసాగిస్తాము. భవిష్యత్తులో అంబటి రాంబాబుకి తగిన బుద్ధి చెబుతాము. మా ప్రభుత్వం వచ్చిన తరువాత కచ్చితంగా మీకు బుద్ధి చెబుతాము. ముప్పాళ్ళ మండలం గొళ్ళపాడు గ్రామములో చర్చి పునర్నిర్మాణం కొరకు సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు 25,000 రూపాయలు చందాను తెలుగు బాప్టిస్ట్ చర్చి నిర్వాహకులకు అందజేశారు. అనంతరం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న బొర్రా వెంకట అప్పారావుకు సిపిఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు నరిసేటి వేణుగోపాల్ నిమ్మరసం ఇచ్చి ఈ రోజు దీక్ష ను విరమింప జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, జిల్లా కార్యదర్శి కటికం అంకారావు, పల్నాడు జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరిసేటి వేణుగోపాల్, సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి పి.యిర్మీయాసత్తెనపల్లి 7వ వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, సత్తెనపల్లి మండల అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వరావు, నకరికల్లు మండల అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మి, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యుడు బత్తుల కేశవ,పూర్ణ, రఫీ, గురజాల, తాడికొండ నియోజకవర్గ, సత్తెనపల్లి టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



















## దళిత యువకుడుని అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి: మందా శ్రీనివాసులు



రాజంపేట ప్రజాపాలన ప్రతినిధి : ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత యువకుడైన కాండ్రు శ్యామ్ కుమార్ ను దళిత మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రధాన అనుచరుడి కుమారుడైన హరీష్ రెడ్డి అతని అనుచరులు నాలుగు గంటలు పాటు నిర్భందించి, అతనిపై దాడి చేయడమే గాక దాహం వేసి మంచినీళ్లు అడిగితే సభ్య సమాజం తలదించుకునే విధంగా మూత్రం పోసి అవమానించిన వారిపై చర్యలు తీసుకుని చట్ట పరంగా శిక్షించాలని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంతటి దుర్మార్గానికి పాల్పడితే బెయిలబుల్ సెక్షన్ లు పెట్టిన పోలీసుల తీరును ఎండగట్టారు. దళిత సమాజం నేటికీ అగ్రవర్ణాలు, పెత్తందారుల కింద నలిగిపోతున్నారని.. అలాంటి వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తే తప్ప సమాజంలో మార్పు రాదని డిమాండ్ చేశారు.

## గొల్లప్రోలు పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన ఏలూరు డీఐజీ అశోక్ కుమార్...




గొల్లప్రోలు, ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో భాగంగా ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్ శనివారం సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈమేరకు వారికి ఎస్ఐ వినయ్ ప్రతాప్ పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా స్టేషన్ లో పలు ఫైళ్లను ఆయన పరిశీలించి, స్థానిక పోలీస్ సిబ్బందితో మాట్లాడారు. గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదంతో అణచివేస్తున్నామని ఈ సంవత్సరంలో సుమారు తొమ్మిది వేల కేజీల గంజాయిని పట్టుకోవడం జరిగిందని దీని విలువ సుమారు 5 కోట్ల రూపాయలు ఉంటుందని ఏలూరు రేంజ్ డి ఐ జి అశోక్ కుమార్ మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ .అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్. డి.ఎస్.పి మురళీకృష్ణారెడ్డి పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఎస్సై గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

## రైతులను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రైతు స్టిరింగ్ కమిటీ సభ్యులు

ప్రజాపాలన ప్రతినిధి : పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం వినుకొండ మండలం, శ్రీరామ్ నగర్ పానకాలపాలెం, చీకటిగలపాలెం లలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాముల మేరకు మిర్చి, పొగాకు, గుమ్మడి పంటలు సాగునీరు అందకపోవడంతో బీటలు వారీ పంట ఎండిపోయిన పరిస్థితిలో ఆ పంట పొలాలను పరిశీలించి, రైతులను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రైతు



స్టిరింగ్ కమిటీ సభ్యులు మాజీ వ్యవసాయ శాఖ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జి.వి. ఆంజనేయులు.

## పల్లా వారి వ్యాపార ప్రారంభోత్సవంలో అబ్దుల్ గఫార్

కనిగిరి ప్రజాపాలన ప్రతినిధి :కనిగిరి పట్టణంలోని వైయస్సార్ రోడ్డులో నూతనంగా పల్లా మాలకొండయ్య ప్రారంభిస్తున్న బీరువాల కారా?నా ప్రారంభో త్సవానికి కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ హాజరై పల్లా మాలకొండయ్యకు శుభాకాంక్షలు తెలిపి ఈ బీరువాల కారా?నా వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని, వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు విక్రయించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పులి శ్రీనివాసులు రెడ్డి, మాజీ వార్డు సభ్యులు చింతలపూడి వెంకటేశ్వర్లు, ఏబీ సూపర్ స్పెషాలిటీ నిర్వహకులు షేక్ నాయబ్ రసూల్, నూర్ భాషా సంఘం రాష్ట్ర నాయకులు షేక్ బారాయిమామ్, విశ్రాంతి ఉద్యోగులు చంద్రశేఖర్, మదర్ సేవా సమితి అధ్యక్షులు ఎస్ఎన్ రసూల్ తదితరులు పాల్గొని మాల కొండయ్య వ్యాపారావృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని శుభాకాంక్షలు తెలిపారు.

# నాడు దుగ్గిరాల... నేడు మాదిగాని...



**చీరాలకు వచ్చి ఉద్యమ స్ఫూర్తి రగిలించిన దుగ్గిరాల**

**చీరాల నుండి వెళ్లి ఉద్యమ స్ఫూర్తి రగిలించిన మాదిగాని గురునాథం**

**చీరాల కేంద్రంగా దుగ్గిరాల ఉద్యమం, తాడేపల్లి కేంద్రంగా మాదిగాని ప్రజాఉద్యమం**

**సుమారు 333 రోజుల పాటు కొనసాగిన చీరాల- పేరాల ఉద్యమం**

**1133 రోజులుగా కొనసాగుతున్న మాదిగాని గుర్నాథం ఉద్యమం**

**ప్రభుత్వానికి మద్దతుగా ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా కొనసాగుతున్న ఉద్యమం**

**దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా 75 వేల గంటల ఉద్యమానికి శ్రీకారం.**

**రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదని ప్రతిపక్షాలకు హెచ్చరిక**

**రాష్ట్ర ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ప్రజాఉద్యమం, సంక్షేమ పాలనకు మరో రూపమే జగన్**

**ముఖ్యమంత్రి జగన్ కు 175 కి 175 సీట్లు రావడం ఖాయం**



చీరాల, నవంబర్ 04, ప్రజాపాలన : ఇంతింతై.., వటుడింతై..., అన్న అంశాన్ని నిజం చేస్తూ, అంబేద్కర్ ఆశయాల సాధనే లక్ష్యంగా, చీరాల నుండి ఢిల్లీ స్థాయికి ఎదిగి, నేషనల్ కమిషన్ ఫర్ ఎస్సీ,ఎస్టీ,సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ అధ్యక్షునిగా, పేద, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కై, విశేష కృషి చేస్తున్న సీనియర్ నేత మాదిగాని గురునాథం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న అరాచకవాదుల కుట్రలను చూసి చలించి పోయారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, సంక్షేమ పాలనయే ధ్యేయంగా, రాష్ట్రాన్ని అత్యద్భుతంగా అభివృద్ధి చేస్తుంటే, అభివృద్ధిని అడ్డకుంటున్న ప్రతిపక్షాల వైఖరి దారుణమంటూ, తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని ప్రోత్సహించకపోయినా ఫరవాలేదు కానీ, అభివృద్ధిని అడ్డుకోవ డం దారుణమని, ప్రతిపక్షాల వైఖరిని తీవ్రంగా ఖండించారు. గత 75 ఏళ్లలో ఏ ముఖ్య మంత్రి చేయని రీతిలో, అతి చిన్న వయసు లోనే, దేశంలోని అందరికీ ఆదర్శంగా ఉండేలా,సంక్షేమ పాలన అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ప్రశంసిస్తూ, జగన్ కి మద్ద తుగా నిలిచి, బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో, ప్రజా ఉద్యమం చేపట్టారు. మూడు రాజధానుల ఏర్పాటుతో, చేపడుతున్న పాలనా వికేంద్రీకరణకు మద్దతుగా, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా,గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం, తాళ్లాయ పాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్ లో, బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో,ఉద్యమానికి శ్రీకారం చుట్టడంలో కీలక పాత్ర పోషించారు. 54వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు సాధించడంతోపాటు, స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమం ఏర్పాటుకు ఉద్యమం ఊతమిచ్చింది. పాలనా వికేంద్రీకరణ నిమిత్తం, మూడు రాజధానుల ఏర్పాటు సానుకూలదశలో ఉన్న సంగతి తెలిసిందే. దేశ చరిత్రలో కనీ వినీ ఎరుగని రీతిలో, రిలే నిరాహారదీక్షలు 1133 రోజుకు చేరాయి. ఈ క్రమంలో ప్రతిపక్షాలని ఏకి పారేస్తూ, ప్రతిపక్షనేతల అవినీతి, అక్రమాలు, అరాచకాలను ఎండగడుతూ, ముఖ్యమంత్రి జగన్ హయాంలో వైసిపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను, ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు అంకితభావంతో గురునాథం కృషి చేస్తున్నారు.

నాడు దుగ్గిరాల..., నేడు మాదిగాని...,

చీరాల పేరాల ఉద్యమంలో కీలక పాత్ర పోషించి,ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఎంత పేరుప్రతిష్టలు పొందారో, అదే స్ఫూర్తితో, అంబే ద్కర్ భావజాలంతో, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, స్వర్గీయ మాదిగాని వెంకటేశ్వర్లు కుమారునిగా, రాజ్యాంగ పరిరక్షణకై, రాష్ట్ర అభివృ ద్ధికై, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, సీనియర్ నేత మాదిగాని గురునాథం, బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో, చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు అదే స్థాయిలో, దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందాయి. నాడు చేపట్టిన చీరాల-పేరాల ఉద్యమం ఇంచుమించు 333 రోజులు జరుగగా, మాదిగాని గురునాథం చేపట్టిన ప్రజాఉద్యమం 1133 రోజుకు చేరి, ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించేలా ఇంకా కొనసాగుతూనే ఉండటం విశేషం. చీరాలకు వచ్చిన దుగ్గిరాల ప్రజా సంక్షేమం కోరి, చీరాల పేరాల ఉద్యమం చేపట్టగా, చీరాల నుండి తాళ్లాయపాలెం వెళ్లి, ప్రజా సంక్షేమానికై సీనియర్ నేత మాదిగాని గురునాథం బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం చేపట్టడం గమనార్హం.

2024 ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్ కు 175 కి 175 సీట్లు ఖాయం

సంక్షేమ పాలనకు మరో రూపంగా, ప్రజా సంక్షేమమే పరమావధిగా, గతంలో ఏ ముఖ్యమంత్రి అందించని రీతిలో, అత్యద్భుతంగా పరిపాలన చేస్తున్న, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి, 2024 ఎన్నికలలో 175కు 175 సీట్లు రావడం ఖాయమని, అది కూడా అత్యధికమెజార్టీతో గెలు స్తారన్న ఆశాభావాన్ని మాదిగాని గురునాథం వ్యక్తం చేశారు.

## దోమల నివారణకు పసుపు రంగు జిగురు అట్టల వినియోగం శ్రేయస్కరం: వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, నవంబర్ 04, ప్రజాపాలన : మిరప పంటను ఆశించు పురుగులు, దోమల నివారణకు పసుపుపచ్చ రంగు జిగురు అట్టలు శ్రేయస్క రమని, తద్వారా రైతులు తక్కువఖర్చుతో, అధిక పంటదిగుబడి సాధించవచ్చని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణా రెడ్డి అన్నారు. చీరాల మండలం, కావూరి వారి పాలెం పంచాయితీపరిధిలోని, మిరప పంట పొలాలలో, ప్రకృతి వ్యవసాయంవారి సమన్వయం తో, రైతులకు అందజేసిన పసుపుపచ్చ రంగు జిగురు అట్టలను, ముఖ్య అతిధిగా హాజరైన చైర్మన్ రమణారెడ్డి, బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్, శాస్త్రవేత్త,అధికారులతో కలిసి, పొలాలలో పాతారు. ఈ సందర్భంగా రమణా రెడ్డి మాట్లాడుతూ, మిరప పంటలను ఆశించు దోమ లు, తామర పురుగులు, గుడ్లు పెట్టే కీటకాలు, ఈ అట్టల పైన వాలి చనిపోతాయన్నారు.క్రిమిసంహారక మందుల వాడకం తగ్గితే, రైతులకు ఖర్చు తగ్గుతుందని, పంట దిగుబడి పెరుగుతుందన్నారు. రైతులంతా ఈ పద్ధతిని పాటించాలని సలహా ఇచ్చారు. ఈ అట్టల ఏర్పాటుకు, ఎక రానికి కేవలం రు.250/-లు మాత్రమే అవుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతుల సంక్షేమం కోసం, వైసిపి ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను, రైతుల శ్రేయస్సు కోసం చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ లు చేస్తున్న కృషిని తెలియజేశారు. కార్యక్రమంలో బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ మండవశ్రీనివాసరావు, కీటకాల శాస్త్రవేత్త రత్నకుమారి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి తో పాటు, చీరాల డివిజన్ ప్రకృతి వ్యవసాయ ఎం.ఐ.భారతి,ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఐసీఆర్పీ లు కవిత, శిరీష, నిర్మల, రైతులు పాల్గొన్నారు.

## నరసరావుపేట పట్టణంలోని 24 వార్డులో "బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" ప్రచారం




పల్నాడు జిల్లా. నరసరావుపేట .నవంబర్ 4 (ప్రజాపాలన ప్రతినిధి.): నరసరావుపేట పట్టణంలోని స్థానిక 24 వార్డ్ రామిరెడ్డిపేట,పాత సమితి ఆఫీ ను రోడ్డులో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా??చదలవాడ అరవింద బాబు "బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమాన్ని వివరిస్తూ ప్రచారం చేశారు.ఇంటింటికి తిరుగుతున్న డా.చదలవాడ అరవింద బాబుకు మహిళలు మంగళ హారతులతో అడుగడుగున పూల వర్షంతో బ్రహ్మరథం పట్టారు. పేదవాడి సంక్షేమం తెలుగుదేశంతోనే సాధ్యమని టీడీపీ నాయకులు,కార్యకర్తలు నినాదాలు చేస్తూ డా.చదలవాడ అరవింద బాబు ప్రచార యాత్రలో సందడి చేశారు.ఎవరెన్ని కుట్రలు చేసినా కుతంత్రాలు పన్నిన నరసరావుపేట ప్రజల కోసం పోరాటం చేసే డా.చదలవాడ అరవింద బాబుని గెలిపించి అసెంబ్లీకి నడిపిస్తామని మహిళా మణులు శపథం చేశారు.ఈ సందర్భంగా డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ........జగన్ రెడ్డి సంక్షేమం పేరుతో వైసీపీ నాయకులకు దోచిపెట్టి పన్నుల పేరుతో పేద ప్రజల రక్త మాంసాలను దోచుకుని ఖజానాని నింపుకుంటున్నారని డా.చదలవాడ ఆరోపించారు.. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడ్డారని డా.చదలవాడ అరవింద బాబు ఆవేదన వ్యక్తం చేశారు.నరసరావుపేటను అభివృద్ధి పథంలో నడిపించడానికి,అవినీతి రహిత నరసరావుపేట నిర్మాణానికి మీ బిడ్డ అరవింద బాబుకు ఒక్క అవకాశం ఇవ్వాలని అరవింద బాబు ప్రజలను కోరారు.తెలుగుదేశం పార్టీకి మీరు ఇచ్చే ఒక్క అవకాశం నరసరావుపేటను రాష్ట్రంలోని అగ్రగామిగా నిలుపుతుందని డా.చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లిబూత్ లెవెల్ ఆఫీసర్లను కలిసిన మండల టిడిపి నాయకులు



కారంపూడి... నవంబర్04...ప్రజాపాలన.. ప్రతినిధి.. మండలంలోని నరాలపాడు గ్రామంలోని 247, 248, 249, బూతుల్లో బూతు లెవెల్ ఆఫీసర్లు కలిసి చనిపోయిన వారిని డబల్ ఎంట్రీలు పర్మినెంట్ షిఫ్టింగ్ ఓటర్లు వాటిని మీరు కూడా వెరిఫికేషన్ చేసి ఆ ఓట్లు తొలగించాలని బూత్ లెవెల్ ఆఫీసర్లకు వినతి పత్రం అందించిన మండల టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో మాచర్ల ఓటర్ పరిశీలకుడు పంగులూరు అంజయ్య టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ క్లస్టర్ ఇంచార్జి చిరుమామిళ్ల శ్రీనివాస్ ,కోదాటి ప్రభాకర్, టౌన్ ప్రెసిడెంట్ కటికల బాలకృష్ణ యూనిట్ ఇంచార్జ్ సైదులు, కొల్లిపాకుల వెంకటేష్ ,షేక్ చందు, రాపూరి వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న బద్వేల్ టిడిపి అభ్యర్థి బొజ్జ రోశన్న



ప్రజా పాలన ప్రతినిధి బద్వేలు:కడప జిల్లా బద్వేల్ మండలం సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు చింతలచెరువు గ్రామం గాజులపల్లె చంద్రశేఖర్ రెడ్డి గారు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన బద్వేల్ నీయోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జా రోషన్న గారు మరియు బొజ్జ చిన్న దాశరపల్లె పౌల్ మాజీ ఎంపిటిసి సగిలి రవి మరియు కార్యకర్తలు అభిమానులు యువతీ యువకులు భారీ ఎత్తున గృహప్రవేశంలో పాల్గొనడం జరిగింది

## ఓటర్ వెరిఫికేషన్ లో బద్వేల్ టిడిపి అభ్యర్థి బొజ్జ రోషన్న



ప్రజా పాలన ప్రతినిధి పోరుమామిళ్ల: కడప జిల్లా పోరుమామిళ్ల మండలం తెలుగు దేశం పార్టీ ఆఫీసులో ఈరోజు బద్వేల్ టిడిపి అభ్యర్థి బొజ్జ రోశన్న ఓటర్ల వెరిఫికేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల టిడిపి మండల అధ్యక్షులు నగరి భైరవ ప్రసాద్ టౌన్ అధ్యక్షులు మస్తాన్ పోరుమామిళ్ల తెలుగు యువత అధ్యక్షుడు సీతా బాలాజీ తదితరులు పాల్గొని ఓటరు చర్చించడం జరిగినది

## అక్కడక్కడ

# సిసి రోడ్లు వేశారు.. డ్రైనేజీ మరిచారు

**సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి బాలు విమర్శ...**



బద్వేలు: 130 కోట్ల ప్రభుత్వ నిధులతో బద్వేలు పట్టణంలోని అన్ని వార్డులలో సీసీ రోడ్లు వేయకుండా, వైసిపి నాయకుల వెంచర్లకు పోయే దారిలో మాత్రమే వేసి అక్కడక్కడ అధికార పార్టీ కనుసన్నలలో వార్డులలో మాత్రమే సిసి రోడ్లు వేసి డ్రైనేజీ కాలవలను మరిచారని భారత కమ్యూనిస్టు పార్టీ బద్వేల్ పట్టణ సమితి కార్యదర్శి పెద్దలపల్లె బాలు విమర్శించాడు. శనివారం నాడు సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈరోజు నుండి 13వ తేదీ వరకు పట్టణంలో అన్ని ప్రాంతాలలో పర్యటనలు ఉంటాయని ఈ పర్యటనల్లో ప్రజలందరూ పాల్గొని సమస్యలను సిపిఐ దృష్టికి తేవాలని ఆయన కోరాడు. పూసలవాడ సుందరయ్య నగర్ త్యాగరాజు కాలనీ కాలనీలో సిపిఐ బృందం పర్యటించడం జరిగింది. 1400 కుటుంబాలు ఉన్న సుందరయ్య కాలనీకి స్మశానం స్థలము లేకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తపరిచాడు. ఇప్పటికైనా పాలకపక్షం అధికారులు సుందరయ్య కాలనీకి దృష్టి పెట్టి కాలనీ లోని సమస్యలను పరిష్కరించాలని,వెంటనే కాలనీకి స్మశానం ఏర్పాటు చేయాలని, ఆయన కోరారు 130 కోట్ల నిధులు ఏమి అయ్యాయని ఎంత ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు వివక్షకు గురవుతున్న దళితవాడలు పేదల నివసించే కాలనీలలో డ్రైనేజీ సిసి రోడ్ల పనులు ప్రారంభించాలని. లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించడం జరుగుతుందని ఆయన హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంకటరమణ,పట్టణ సమితి సభ్యులు నాగసుబ్బయ్య సుబ్బారెడ్డి ఉప్పలపాటి షలోమి, ఏసన్న, మహిళా నాయకురాలు హాజీరా, చిన్నయ్య, ఖాజాబీ, మున్ని, బీబీ, షేక్ మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు


**దక్షిణ మధ్య రైల్వే**

Follow us on @SCRailwayindia

దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండర్ ప్రకటనల వివరములు మా వెబ్‌సైట్ : www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**ఓపెన్ ఇ-టెండర్ నోటీసు నెం. DRM/Works/SC/164-168/2023/ OT తేది: 01.11.2023**

PUB/1211

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు క్రింద తెలిపిన పనుల కొరకు 29.11.2023న 14.00గం॥ల వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

**క్ర.సం. 01 ఇ-టెండర్ నెం.** 164_BRS_SC_23_OT **పనిపేరు:** KZJ-BPQ సెక్షన్: KZJ-BPQ సెక్షన్‌లో పెద్దంపేట్- మంచిర్యాల స్టేషన్ల మధ్యన కి.మీ. 265/16-264/15 వద్ద బ్రిడ్జ్ నెం. 142 Up & Dn of 44 x 24.4m (ప్లేట్ గిర్డర్స్)పై ట్రాక్‌కు సమాంతరముగా సైడ్ పాత్‌వే సరఫరా, ఫ్యాబ్రికేటింగ్ మరియు ఫిక్సింగ్ మరియు ప్రత్యేక మరమ్మత్తులు. **సుమారు టెండరు విలువ:** రూ. 6,68,96,450/- **బయానా:** రూ. 4,84,500/- **పూర్తి చేయాల్సిన కాలం నెలలలో:** 07 **నిర్వహణ కాలం నెలలలో:** 36.

**క్ర.సం. 02 ఇ-టెండర్ నెం.** 165_BRS_SC_23_OT **పనిపేరు:** KZJ-BZA సెక్షన్: SW 1) బాక్స్ పుష్షింగ్ పద్ధతి ద్వారా YGL-NKD స్టేషన్ల మధ్య సైజ్ 1x5.50x5.00m యొక్క ప్రి కాస్ట్ RCC బాక్స్‌గా కి.మీ. 402/12-14 వద్ద 3వ లైన్ పోర్షన్ & LC No. 70 (M) UP, DN బదులుగా రోడ్ అండర్ బ్రిడ్జ్ (RUB) ప్రతిపాదన నిర్మాణము. SW 2) బాక్స్ పుష్షింగ్ పద్ధతి ద్వారా INK-KDM స్టేషన్ల మధ్య సైజ్ 1x5.50x5.00m యొక్క ప్రి కాస్ట్ RCC బాక్స్‌గా కి.మీ. 417/3-5 వద్ద 3వ లైన్ పోర్షన్ & LC No. 75 (M) UP, DN బదులుగా రోడ్ అండర్ బ్రిడ్జ్ (RUB) ప్రతిపాదన నిర్మాణము. SW 3) ఎయిర్ పుష్షింగ్ పద్ధతి ద్వారా MLMG-KMT స్టేషన్ల మధ్య సైజ్ 1x5.50x5.00m యొక్క ప్రి కాస్ట్ RCC బాక్స్‌గా కి.మీ. 476/0-2 వద్ద 3వ లైన్ పోర్షన్ & LC No. 97 (M) UP, DN బదులుగా రోడ్ అండర్ బ్రిడ్జ్ (RUB) ప్రతిపాదన నిర్మాణము. SW 4) బాక్స్ పుష్షింగ్ పద్ధతి ద్వారా GNN యార్డ్ వద్ద సైజ్ 1x5.50x5.00m యొక్క ప్రి కాస్ట్ RCC బాక్స్‌గా కి.మీ. 554/2-4 వద్ద 3వ లైన్ పోర్షన్ & LC No. 135 (M) UP, DN బదులుగా రోడ్ అండర్ బ్రిడ్జ్ (RUB) ప్రతిపాదన నిర్మాణము. **సుమారు టెండరు విలువ:** రూ. 27,86,34,458/- **బయానా:** రూ. 15,43,200/- **పూర్తి చేయాల్సిన కాలం నెలలలో:** 12 **నిర్వహణ కాలం నెలలలో:** 36.

**క్ర.సం. 03 ఇ-టెండర్ నెం.** 166_CR_SC_23_OT **పనిపేరు:** SC-KZJ సెక్షన్: DEN/Central/SC అధికార పరిధిలో KZJ కాలనీ & ఇతర మేజర్ కాలనీలలో నీటి సరఫరా ఏర్పాట్లు అభివృద్ధి చేయుట. **సుమారు టెండరు విలువ:** రూ. 1,18,19,344/- **బయానా:** రూ. 2,09,100/- **పూర్తి చేయాల్సిన కాలం నెలలలో:** 08 **నిర్వహణ కాలం నెలలలో:** 36.

**క్ర.సం. 04 ఇ-టెండర్ నెం.** 167_CR_SC_23_OT **పనిపేరు:** SC-KZJ సెక్షన్: SW 1) SC డివిజన్‌లో (DEN/సెంట్రల్ అధికార పరిధిలో) దివ్యాంగ్‌జన్ సదుపాయాలు ఏర్పాటు చేయుట. SW 2) SC డివిజన్‌లో (DEN/సెంట్రల్ అధికార పరిధిలో) PFs మరియు FOIS గదులలో టాయిలెట్స్ నిర్మాణము సర్క్యులేటింగ్ ఏరియా అభివృద్ధి వెయిటింగ్ హాల్స్, బుకింగ్ ఆఫీసుల పునరుద్ధరణ. **సుమారు టెండరు విలువ:** రూ. 76,65,106/- **బయానా:** రూ. 1,53,300/- **పూర్తి చేయాల్సిన కాలం నెలలలో:** 08 **నిర్వహణ కాలం నెలలలో:** 36.

**క్ర.సం. 05 ఇ-టెండర్ నెం.** 168_S_SC_23_OT **పనిపేరు:** SW 1) Sr. DEN/South/SC అధికార పరిధిలో-SC డివిజన్‌లో PFs మరియు FOIS రూమ్‌లలో టాయిలెట్స్ నిర్మాణము, సర్క్యులేటింగ్ ఏరియాల అభివృద్ధి, వెయిటింగ్ హాల్స్, బుకింగ్ ఆఫీసుల పునరుద్ధరణ. SW 2) Sr. DEN/South/SC అధికార పరిధిలో- సికింద్రాబాద్ డివిజన్‌లో దివ్యాంగ్‌జన్‌లకు సౌకర్యాలు, సదుపాయాలు ఏర్పాటు చేయుట. SW 3) Sr. DEN/South/SC అధికార పరిధిలో (MUGR స్టేషన్ మాత్రమే) SC, HYD,MUGR మరియు BIDR వద్ద TTE రెస్ట్ హౌస్‌లు మరియు నీటి సరఫరా, టాయిలెట్స్, వెయిటింగ్ హాల్స్, బుకింగ్ ఆఫీసులకు అభివృద్ధి పనులు. SW 4) Sr. DEN/South/SC అధికార పరిధిలో- SC డివిజన్‌లో స్టేషన్ వద్ద అప్రోచ్ రోడ్లకు అభివృద్ధి పనులు. **సుమారు టెండరు విలువ:** రూ. 1,92,39,265/- **బయానా:** రూ. 2,46,200/- **పూర్తి చేయాల్సిన కాలం నెలలలో:** 09 **నిర్వహణ కాలం నెలలలో:** 36.

1. టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
2. కాగోరు టెండరుదారులందరు ఆన్‌లైన్ చెల్లింపులు/ BG ద్వారా మాత్రమే బయానా చెల్లించవలసిందిగా కోరబడుచున్నారు.
3. ఏ కారణం తెలుపకుండా టెండర్లు రద్దు చేయు హక్కు రైల్వే కలిగియుంది.
4. కాగోరు టెండరుదారులందరు GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొంది, తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయాల్సిందిగా సూచించబడుచున్నారు.

A1673 Sr.DEN/Co-ordination/ సికింద్రాబాద్

తదుపరిగా టెండరు షరతులు/ వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ : www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in వద్ద దర్శించవలసిందిగా కోరడమైనది.


# బఘేల్ సర్కార్ మహాదేవ్ పేరును కూడా వదిలిపెట్టలేదు..

(మొదటిపేజీ తరువాయి)

ఆ పనిలో ఉన్నాను. ఛత్తీస్‌గఢ్‌ను దోచుకున్న వారిపై చర్యలు తీసుకుంటాం. ప్రతి పైసా వారి నుంచి వాపస్ తీసుకుంటాం. ఛత్తీస్‌గఢ్‌లోని అవినీతి ప్రభుత్వం మీ ఆకాంక్షలను విచ్ఛిన్నం చేసింది. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇలాంటి మోసాలపై కఠినంగా విచారణ జరిపి మిమ్మల్ని దోచుకున్న వారిని జైలుకు పంపిస్తాం" అని దుర్గ్‌లో ప్రధాని అన్నారు. రూ. 500 కోట్లకు పైగా కిక్‌బ్యాక్ అందుకున్నారనే ఆరోపణపై ఈరోజు తెల్లవారుజామున, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ.. భూపేష్ బఘేల్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. "సత్తా (పవర్) మే రహ్ కర్ సత్తా (బెట్టింగ్) కా ఖేల్ ఖేలా హై (అతను అధికారంలో ఉన్నప్పుడు బెట్టింగ్ గేమ్ ఆడాడు)" అని ఆమె ఆరోపించారు. నవంబర్ 7, 17 తేదీల్లో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తనను లక్ష్యంగా చేసుకోవడానికి కేంద్ర దర్యాప్తు సంస్థలను బీజేపీ ఉపయోగించుకుంటోందని ముఖ్యమంత్రి ఆరోపించారు.

# పల్నాడు గడ్డ మాచర్లలో ప్రభంజనం.. జనం మెచ్చిన నాయకుడే జగన్

## నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 4 (ప్రజా పాలన ప్రతినిధి.)సీఎం జగన్ పాలనలో ఏపీ ప్రజల తలసరి ఆదాయం పెరిగిందని ఎంపీ విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు ఏం చేశామో చెప్పేందుకే సామాజిక న్యాయభేరి బస్సుయాత్ర చేస్తున్నామని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. యాత్ర సందర్భంగా శుక్రవారం మాచర్ల నియోజకవర్గం రెంటచింతలలో ఆయన పార్టీ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ తో సమావేశమయ్యారు. 2019 మాదిరిగానే 2024లోనూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సీఎం జగన్ విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఫిషింగ్ హార్బర్స్, పోర్టులు నిర్మిస్తున్నామని, అభివృద్ధి విషయంలో రాజీ పడబోమని స్పష్టం చేశారు. ఇక సాయంత్రం మాచర్ల పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం షేక్ అంజద్ బాషా, ఎంపీ నందిగం సురేష్, ఎంపీ లావు కృష్ణ దేవరాయులు, మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, నరసరావుపేట ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి, రవిబాబు, చంద్రగిరి ఏసురత్నం, సునీత, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

**రూ.22,423 కోట్ల సంక్షేమం మాచర్లలో జరిగింది – ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి**

గడిచిన నాలుగున్నర ఏళ్ల నుంచి రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. తనను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన మాచర్ల ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను రాజకీయంగా, ఆర్థికంగా చేయి పట్టుకుని వైఎస్సార్‌సీపీ నడిపిస్తోందని అన్నారు. ఎంపీ విజయసాయి రెడ్డి నాయకత్వంలో పల్నాడు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయం అని ఎమ్మెల్యే పిన్నెల్లి తెలిపారు.

**పల్నాడు గడ్డ... జగనన్న అడ్డా – డిప్యూటీ సీఎం అంజద్ బాషా..**

పల్నాటి పౌరుషం పుట్టిన గడ్డ మాచర్లలో సామాజిక సాధికార యాత్ర జరగడం ఎంతో సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం అంజద్ బాషా తెలిపారు. సామాజిక సాధికారత గతంలో కేవలం నినాదంగా ఉండేది.. కానీ ఇవాళ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఎంతో సాధికారత సాధించారు. చంద్రబాబు మైనార్టీలను ఓటు బ్యాంకుగానే చూసేవారు. సీఎం జగన్ మాత్రం మైనార్టీలకు మంత్రి పదవులు ఇచ్చి, డిప్యూటీ సీఎం హోదా కల్పించారని అంజద్ బాషా పేర్కొన్నారు. గతంలో అయిదేళ్ల పాలనలో రూ.2600 కోట్లు చంద్రబాబు ఖర్చుపెడితే.. కానీ నేడు సీఎం జగన్ ఈ నాలుగున్నరేళ్లలోనే రూ. 23,176 కోట్లు ఖర్చు చేశారు. పల్నా గడ్డ.. జగనన్న అడ్డా అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.

**అణగారినవర్గాలు సాధికారత సాధించాయి – ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి.**

ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకు ఈ రాష్ట్రంలో సీఎం జగన్ బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సాధికారతకు కృషి చేశారని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బీసీలంటే వెనుకబడిన తరగతులు కాదు.. రాష్ట్రానికి వెన్నెముక అని ఎమ్మెల్యే గోపిరెడ్డి అన్నారు . ఈ సామాజిక వర్గాలకు అర్థశాతం మందికి మంత్రి వర్గంలో చోటు కల్పించడం, రాజ్యసభ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర అనేక పదవులను కట్టబెట్టిన నాయకుడు సీఎం జగన్ అని ఎమ్మెల్యే అనిల్ పేర్కొన్నారు. సీఎం జగన్ దగ్గర పనిచేయడం అలాంటి అవకాశం రావడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తానని తెలిపారు. అణగారిన వర్గాలకు పదవులు ఇచ్చిన నాయకుడు సీఎం జగన్ అన్నారు. వచ్చే అయిదు నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి, సీఎం జగన్‌ను ఒంటరిగా ఎదుర్కొనలేక చాలా మంది కలిసి వస్తున్నారు. వారందరికీ ప్రజలు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. ఎవరైనా తాను గెలవాలని పార్టీ పెడతారు, కానీ ప్రపంచంలోనే పక్కనోళ్లని గెలిపించడానికి పార్టీ పెట్టిన నాయకుడు పవన్ కల్యాణ్ అని, అలాంటి వ్యక్తి వచ్చి సీఎం జగన్‌ను



ఓడిస్తామని పిచ్చి ప్రేలాపణలు పలుకుతున్నాడని, జగన్‌ను ఓడించడం ఎవరితరం కాదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి తెలిపారు. చంద్రబాబు జైలు నుంచి విడుదలైతే నిజం గెలిచిందని లోకేష్ తెలిసీ తెలియకుండా మాట్లాడుతున్నాడని, చంద్రబాబు రోగాలు నయం చేసుకోవడానికి జైలు నుంచి వచ్చారని, త్వరలోనే జైల్లోకి మళ్లీ వెళ్తారని ఆయన తెలిపారు. మాచర్ల ప్రజలు మరోసారి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు.

**ఇంటింటికీ కుళాయి ఇచ్చాం – ఎంపీ లావు కృష్ణదేవరాయులు**

ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఏకైక నాయకుడు సీఎం జగన్ అని నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు పదవులు ఇచ్చి వారికి రాజ్యాధికారం కల్పించిన వ్యక్తి సీఎం జగన్ అని ఎంపీ అన్నారు. నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో ఒక మెడికల్ కళాశాల, వరికిపూడి శాల ఎత్తిపోతల పథకానికి అనుమతులు తీసుకొచ్చారని, మాచర్లలో బైపాస్ నిర్మాణం, జలజీవన్ మిషన్ పథకం కింద ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చామని ఎంపీ తెలిపారు. పార్లమెంట్ పరిధిలో నాలుగు కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఎంపీ కృష్ణదేవరాయలు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేపడతామని స్పష్టం చేశారు.

**దళితులంటే చంద్రబాబుకు ఇష్టం లేదు. – ఎంపీ నందిగం సురేష్**

చంద్రబాబు నిత్యం పెత్తందారుల గురించి ఆలోచిస్తారని, సీఎం జగన్ మాత్రం పేదల కోసం, వారి సంక్షేమం కోసం నిత్యం ఆలోచిస్తారని ఎంపీ నందిగం సురేష్ పేర్కొన్నారు. చంద్రబాబు అబద్దాలు చెప్పి పబ్బంగడపుకుంటారని ఎంపీ ఆరోపించారు. దళితుల పిల్లలు మంచిగా చదువుకోకూడదని, వారెప్పుడూ బానిసలుగా ఉండాలని చంద్రబాబు ఇంగ్లీష్ మీడియం వద్దని కోర్టులకు వెళ్లారని, ఇక అమరావతిలో ఇళ్ల స్థలాలను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తే దాన్ని కూడా చంద్రబాబు ఓర్వలేకపోయి.. కోర్టులో కేసులు వేశారని ఎంపీ సురేష్ విమర్శించారు.

# బద్వేల్ నియోజకవర్గాన్ని కరువు నియోజకవర్గంగా ప్రకటించాలి: సిపిఐ డిమాండ్



ప్రజా పాలన ప్రతినిధి కాశినాయన మండలం: తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా కరువు కోరల్లో చిక్కుకున్న రైతన్న ఆదుకోవాలని నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ కాశినాయన మండల సమితి ఆధ్వర్యంలో మండలంలోని ఆనం వారి పల్లి ,బసనపల్లి, కోడిగుడ్లపాడు గ్రామాలలో సిపిఐ బృందం పర్యటించింది ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ.... జిల్లాలో తీవ్ర కరువు ఛాయలు అలుముకుని రైతులు ఇబ్బందులు పడుతుంటే కనీసం ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించకపోవడం సూచినియమని బద్వేల్ నియోజకవర్గం లోని కాశీనాయన మండలంలో ప్రధానంగా పత్తి మిరప మినుము లాంటి పంటలు నీటి ఎద్దడి కారణంగా నిటారుగా పంట పొలాలు ఎండిపోయాయని రైతు పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవడంతో గోడు గోడున ఏడుస్తున్నారని ఈ ప్రాంత రైతాంగానికి వరప్రసాద్వితమైన బ్రహ్మం సాగర్ రిజర్వాయర్ ఉన్నప్పటికీ ఆ నీరు కేవలం చెరువులకే చేరుతున్న తరుణంలో పంట పొలాలకు నీళ్లు రాక బోర్లు ఎండిపోవడం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని పంట కాలువల కోసం 150 నుంచి 200 కోట్లు ఖర్చు చేస్తే ప్రతి ఎకరానికి నీరు అందుతుందని పాలక ప్రభుత్వాలు అటువైపు ఆలోచించడం లేదని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు ఈ మండలంలో ఉన్నప్పటికీ రైతులకు చేసింది శూన్యమని రైతులు వేసిన ప్రతి పంటకు నష్టపరిహారం కింద ప్రతి ఎకరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు రైతు ప్రభుత్వం అని చెబుతున్న మన జిల్లా ముఖ్యమంత్రి చేసింది శూన్యమని అందుకే సిపిఐ రైతుసంఘం ఆధ్వర్యంలో ఆందోళన బాట పడతామని నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో కరువు స్థానిక సమస్యలపై ప్రజల నుండి సమాచారం తీసుకుని ఈనెల 15న అన్ని మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు సిపిఐ బృందంలో ఏరియా సహాయ కార్యదర్శులు పిడుగు మస్తాన్, చంద్రమోహన్ రాజు, మండల కార్యదర్శి ఎదురు సుబ్బారెడ్డి మండల రైతు సంఘం నాయకులు పుల్లారెడ్డి, ఎల్లారెడ్డి, సుబ్బారెడ్డి జీవన్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కడగండ్లను కనీసం పట్టించుకోని ప్రభుత్వం: ముద్దరబోయిన



నూజివీడు, నవంబర్ 04, ప్రజాపాలన ప్రతినిధి: రైతుల కడగండ్లను కనీసం పట్టించుకోని ప్రభుత్వం నేడు రాష్ట్రంలో రాజ్యమేలుతోందని నూజివీడు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు విమర్శించారు. ముసునూరు మండలం గుడిపాడు గ్రామంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నిలువునా ఎండిపోయిన వరి పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను అధికారంలోకి వచ్చాక పగటిపూట విద్యుత్ ఇస్తానంటున్న జగన్మోహన్ రెడ్డి ఆ దిశగా హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాడన్నారు. మరోవైపు చింతలపూడి ఎత్తిపోతల పథకం అమలు జరిగి ఉంటే నూజివీడు నియోజకవర్గ పరిధిలోని ముసునూరు, చాట్రాయి, ఆగిరిపల్లి, నూజివీడు మండలాలు గోదావరి జలాలతో సస్యశ్యామలం అయ్యేవి అన్నారు. కానీ ఈ దద్దమ్మ ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చాక చింతలపూడి ఎత్తిపోతలను రద్దు చేశాడన్నారు. దానిపై ప్రశ్నించాల్సిన స్థానిక శాసనసభ్యుడు సైతం నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. నష్టపోయిన ప్రతి ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా ముద్దరబోయిన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గద్దె రఘు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన వర్గాల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం



నరసరావుపేట. నవంబర్ 4 (ప్రజాపాలన ప్రతినిధి.) రొంపిచర్ల మండలం విప్పర్ల గ్రామంలో నిర్వహించిన "బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.గ్రామంలో ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వ పాలనలో సామాన్య ప్రజలు పడుతున్న బాధలను,కష్టాలను అడిగి తెలుసుకొని వారి అభిప్రాయాలను నమోదు చేసుకున్నారు.గ్రామానికి విచ్చేసిన డా.చదలవాడకు స్థానిక మహిళలు,ప్రజలు స్వాగతం పలికారు.జగన్ రెడ్డి పాలనలో ఏ ఒక్కరికి మనశ్శాంతి లేకుండా పోయిందని సామాన్య ప్రజలతో పాటు రైతులు, కాంట్రాక్టర్లు,వ్యాపారులు ఎవరూ సంతోషంగా లేరని ఇసుక, పెట్రోలు, డిజిల్, వంట గ్యాస్, వంట నూనె, వరకు అన్నీ ధరలు పెంచేసి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు.గాడి తప్పిన ఏపీని చక్కబెట్టగలిగిన సమర్ధత చంద్రబాబు నాయుడుకే ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గడపగడపకు -మన ప్రభుత్వం" కార్యక్రమంపై సమీక్ష నిర్వహించిన మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు నవంబర్ 4 ప్రజాపాలన ప్రతినిధి: మండ ల పరిధిలోని వీరులపాడు చౌటపల్లి అల్లూరు తది తర గ్రామాలలో ఇటీవల పూర్తి చేసుకున్న గడపగడ పకు మన ప్రభుత్వ కార్యక్రమం పై స్థానిక ఎమ్మెల్యే మొండితో ఒక జగన్మోహన్రావు ఒక సమీక్ష సమావే శాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఇంకా ఏ దైనా పరిష్కారం కాని సమస్యలు ఉన్నట్లయితే తెల పాలని ప్రజలను ఉద్దేశించి ఆయన అన్నారు ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూగడపగడపకు -మన ప్రభుత్వంకార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన ప్రతి స మస్యను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసు కుంటున్నాం.సాంకేతిక కారణాలవల్ల పథకాలు ఆగి పోయిన వారిని గుర్తించివారికి లబ్ధి జరిగేలా కృషి చే స్తున్నామన్నారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతిని ధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది వాలం టీ ర్లు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరు లు పాల్గొన్నారు



## డే 1 కి అదరగొట్టిన "పొలిమేర 2" వరల్డ్ వైడ్ వసూళ్లు.!




టాలీవుడ్ ప్రముఖ నటుడు కమెడియన్ సత్యం రాజేష్ హీరోగా అనిల్ విశ్వనాథ్ కాంబినేషన్ లో తెరకెక్కించిన తెలుగులో ఓటిటి సంచలన హిట్ చిత్రం "మా ఊరి పొలిమేర". మరి అప్పట్లోనే మౌత్ టాక్ తో బాగా వైరల్ అయ్యిన ఈ చిత్రం క్లైమాక్స్ లో క్రేజీ సీక్వెల్ ఉన్నట్టుగా కూడా ఫినిషింగ్ ఇవ్వడంతో ఈ సినిమాని ఇష్టపడే వారు చాలా ఆసక్తిగా అయితే ఎదురు చూడడం స్టార్ట్ చేశారు. ఇక దీనితో మేకర్స్ ఈసారి ఎట్టి పరిస్థితుల్లో థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ని అందించాలి అని థియేటర్స్ లో రిలీజ్ చేసిన ఈ చిత్రానికి తెలుగు ఆడియెన్స్ అనుకున్న విధంగా అదిరే ఓపెనింగ్స్ ని అయితే వరల్డ్ వైడ్ గా అందించారు. మరి ఈ చిత్రానికి మొదటి రోజు 3 కోట్ల రూపాయలకి పైగా గ్రాస్ వసూలు అయినట్టుగా మేకర్స్ అధికారికంగా కన్ఫర్మ్ చేశారు. దీనితో ఈ సినిమా మంచి హిట్ అవ్వాలి మెయిన్ గా మన తెలుగు నుంచి ఇలాంటి సినిమాలకి మంచి ఆదరణ దక్కాలి అనుకునే వారికి ఇది ఓ గుడ్ న్యూస్ అని చెప్పొచ్చు. ఇక ముందు అయితే ఈ సినిమా వసూళ్లు ఎలా ఉంటాయో చూడాలి.

## "స్కంద" కి సెన్సేషనల్ రెస్పాన్స్.!




టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా శ్రీలీల మరియు సాయి మంజ్రేకర్ లు హీరోయిన్స్ గా మన టాలీవుడ్ మాస్ దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన మాస్ యాక్షన్ డ్రామా "స్కంద". మరి వీరి కాంబినేషన్ నుంచి వచ్చిన మొదటి సినిమా ఇది కాగా మంచి వసూళ్ళని కూడా ఈ చిత్రం రాబట్టింది. ఇక థియేట్రికల్ రిలీజ్ అనంతరం అయితే అంతా ఆసక్తిగా ఎదురు చూసిన ఓటిటి రిలీజ్ కూడా వచ్చేసింది. పాన్ ఇండియా భాషల్లో డిస్నీ హాట్ స్టార్ లో ఈ సినిమా రాగ ఇప్పుడు ఈ సినిమాకి సెన్సేషనల్ రెస్పాన్స్ దక్కినట్టుగా తెలుస్తుంది. దీనితో హాట్ స్టార్ లో అయితే స్కంద చిత్రానికి ఏ టాలీవుడ్ సినిమాకి కూడా రాని భారీ రెస్పాన్స్ మొదటి 48 గంటల్లో క్లాక్ అయ్యినట్టుగా తెలుస్తుంది. మొత్తానికి అయితే ఓటిటి లో కూడా మంచి రోరింగ్ రెస్పాన్స్ ని ఈ చిత్రం అందుకుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందించగా శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ వారు నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.

## తరుణ్ భాస్కర్.. మాస్ డామినేషన్



ఆయన చిత్రాల్లో కంటెంట్‌తో పాటు కామెడీ కూడా బిందాస్‌గా ఉంటుంది. షార్ట్ ఫిల్మ్స్‌తో కెరీర్ ప్రారంభించి రచయితగా, దర్శకుడిగా... అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్స్‌తో ఆడియన్స్‌కు బాగా కనెక్ట్ అయ్యారు. యాక్టర్?గానూ కూడా మంచి పాత్రలు పోషించి మల్టీ టాలెంటెడ్ అనిపించుకుంటున్నారు. తాజాగా ఆయన.. తన స్వీయదర్శకత్వంలోనే కీడా కోలాతో ఆడియెన్స్?ను మరోసారి మెప్పించారు. అయితే ఈ చిత్రంలో దర్శకుడు తరుణ్ భాస్కర్‌ను నటుడు తరుణ్ భాస్కర్ పూర్తిగా డామినేట్ చేసేశారు. వివరాల్లోకి వెళితే.. తన తొలి చిత్రం పెళ్ళిచూపులతో ఇండస్ట్రీలో తాజాదనం తీసుకొచ్చి మొదటి ప్రయత్నంలోనే దర్శకుడిగా మంచి విజయాన్ని అందుకున్నారు. ఆ తర్వాత ఈ నగరానికి ఏమైంది? అంటూ వచ్చి యువతరాన్ని బాగా మెప్పించారు. ఆ తర్వాత నటుడిగా అవతారమెత్తిన ఆయన.. మీకు మాత్రమే చెప్తా సహా పలు చిత్రాల్లో ప్రత్యేక పాత్రలు చేశారు. నటుడిగా ఆయన ఎంత మెప్పించినప్పటికీ.. దర్శకుడిగానే ఆయనకు అభిమానగణం ఎక్కువ. కానీ తాజాగా కీడా కోలా చిత్రంతో సీన్ రివర్స్ అయిపోయింది. ఈ చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో రూపొందించడంతో పాటు నాయుడు అనే కీలక పాత్ర కూడా పోషించారు తరుణ్. ఇందులో దర్శకుడు తరుణ్ భాస్కర్‌ను నటుడు తరుణ్ భాస్కర్ పూర్తిగా డామినేట్ చేసేశారు. సినిమా మొత్తాన్ని తమ భుజాల మీద నడిపించారు. చిత్రంలో నాయుడి పాత్ర ఎంట్రీతో ఎంటర్టైన్మెంట్ డోస్ పెరిగి కథనం ఊపందుకుంటుంది. తరుణ్ కనిపించిన ప్రతిసారీ నవ్వులకు ఢోకా లేకుండా ఉండటం, అలానే మంచి ఎలివేషన్ సీన్లు కూడా పడటంతో తరుణ్ పాత్రకు, ఆయన నటనకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆయన పాత్రకు చాలా మంది ప్రేక్షకులు ఫిదా అయిపోతున్నారు. అయితే ఈ సినిమాలో యాక్టర్‌గా మస్త్? మెప్పించిన తరుణ్.. రైటర్ కమ్ డైరెక్టర్‌గా మాత్రం కాస్త అంచనాలను అందుకోలేకపోయారనే చెప్పాలి. సినిమా మంచి ఎంటర్?టైన్మెంట్?తో పాజిటివ్? టాక్? తెచ్చుకున్నప్పటికీ.. ఇంకా బలమైన కథ, బిగి ఉన్న కథనంతోడై ఉంటే బాగుండేదన్న అభిప్రాయాలు వినపడుతున్నాయి.

## "స్వయంభు" కోసం నిఖిల్ కఠోర శిక్షణ..!




మన టాలీవుడ్ లో ఉన్నటువంటి యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరోస్ లో తన సినిమాలతో టాలీవుడ్ ఆడియెన్స్ కి ఎప్పటికప్పుడు మంచి థ్రిల్ ని అందిస్తూ వస్తున్నా నటుడు నిఖిల్ సిద్దార్థ్ కూడా ఒకడు. మరి తాను ఇప్పుడు చేస్తున్న ఓ భారీ పాన్ ఇండియా చిత్రమే "స్వయంభు". దర్శకుడు భరత్ కృష్ణమాచారి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం పీరియాడిక్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతూ ఉండగా నిఖిల్ మొదటిసారి ఓ వారియర్ పాత్రలో కనిపించనున్నాడు. మరి ఈ రోల్ కోసం ఇది వరకే నిఖిల్ చాలా కష్టపడుతున్నట్టుగా పలు వీడియోస్ ని కూడా షేర్ చేసాడు. మరి అలా లేటెస్ట్ గా అయితే తన కత్తి సాము ఎలా ఉండబోతుందో దానికి ఎలాంటి ట్రైనింగ్ తీసుకుంటున్నాడో మరో వీడియోతో తెలిపాడు. దీనితో నిఖిల్ ఈ సినిమా కోసం ఎంత హార్డ్ వర్క్ చేస్తున్నాడో అర్థం అవుతుంది. మరి ఇవన్నీ కలిపి సినిమాలో అయితే మాంచి క్రేజీ యాక్షన్ సీక్వెన్స్ లు ఉండబోతున్నాయి అనేది కూడా కన్ఫామ్ అవుతుంది.

## ప్రేమ ప్రయాణంలో.. నాని 'అమ్మాడి'!



నేచురల్ స్టార్ నాని నటించిన లేటెస్ట్ మూవీ 'హాయ్ నాన్న' సినిమా విడుదల తేదీ దగ్గర పడటం వల్ల... మూవీటీమ్ ప్రమోషన్స్‌లో జోరు పెంచి వరుస అప్డేట్స్ ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రిలీజైన టీజర్, విడుదలైన రెండు సాంగ్స్.. సినిమాలో ఉన్న డాటర్ సెంటిమెట్, హీరో హీరోయిన్ లవ్ కెమిస్ట్రీ వంటి బ్యూటిఫుల్ ఎమోషన్స్‌తో ఆకట్టుకున్నాయి. అయితే తాజాగా మూడో సింగిల్ అమ్మాడిని రిలీజ్ చేశారు మేకర్స్. మృణాల్ ఠాకూర్ లైవ్ మ్యూజిక్ పెర్ఫామెన్స్‌తో మొదలైన ఈ సాంగ్‌లో తన భర్తగా నటించిన నాని గురించి పాడుతూ కనిపించింది. తామిద్దరి మధ్య బంధం ఎంత బలమైనదో, ఎంత ప్రేమగా ఉంటుందో, నాని తనను ఎలా చూసుకుంటారో అంటూ లిరిక్స్ రూపంలో చెప్పుకొచ్చింది. పెళ్లైన రోజు నుంచి తామిద్దరి మధ్య గడిచిన అద్భుత ప్రయాణం గురించి చెబుతూ వివరించింది. ఈ పాట మొత్తం నాని మృణాల్ మధ్య ఉన్న స్వీట్ అండ్ అడోరబుల్ లవ్ స్టోరీ జర్నీ విజువల్స్‌తోనే సాగింది. నాని మృణాల్ రొమాంటిక్ లవ్ కెమిస్ట్రీ చాలా బాగుంది. హేషన్ అబ్దుల్ వాహబ్ అందించిన సంగీతం ఎంతో వినసొంపుగా అనిపించింది. కృష్ణ కాంత్ అందించిన లిరిక్స్ క్యాచీ, మీనింగ్‌ఫుల్‌గా ఉన్నాయి. కాలా భైరవ, శక్తి శ్రీ గోపాలన్ ఆలపించిన తీరు ఎక్స్‌ప్రెస్సివ్‌గా అనిపించింది. ఇకపోతే మొదటి సాంగ్‌లో నాని – మృణాల్ ఠాకూర్ మధ్య లవ్, బాండింగ్ చాలా బాగా చూపించిన మేకర్స్.. రెండో పాటలో ఫాదర్ అండ్ డాటర్ మధ్య ఉండే బ్యూటీఫుల్ ఎమోషన్ మూవెంట్స్‌ను హృదయాన్ని హత్తుకునేలా చిత్రీకరించారు. ఈ రెండు సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడీ మూడో పాట అమ్మాడి కూడా మంచి రెస్పాన్స్‌ను అందుకునేలా ఉంది. వైరా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై మోహన్ చెరు కూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. బేబీ కియారా నాని కుమార్తెగా నటించింది. జాన్ వర్గీస్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రవీణ్ ఆంటోనీ ఎడిటింగ్ బాధ్యతలు చూసుకుంటుండగా.. అవినాశ్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. డిసెంబర్ 7న తెలుగు, హిందీ తమిళ కన్నడ మలయాళ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది

## మరో వేడుకకు సిద్ధమవుతున్న మెగా జోడి



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, హీరోయిన్ లావణ్య త్రిపాఠి పెళ్లి వేడుక ఇటలీలో గ్రాండ్ గా జరిగిన సంగతి తెలిసిందే. మెగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఈ పెళ్లికి హాజరై నూతన వధూవరులని ఆశీర్వదించారు. వారం రోజులు ముందుగానే ఇటలీ వెళ్ళిపోయిన మెగా ఫ్యామిలీ అక్కడ వెకేషన్ ని కూడా ఆశ్వాదించారు. పెళ్లి వేడుక ముగియడంతో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, భార్య లావణ్య త్రిపాఠితో కలిసి హైదరాబాద్ లో అడుగుపెట్టారు. ఇప్పటికే కుటుంబ సభ్యులు అందరూ హైదరాబాద్ చేరుకున్నారు. పెళ్లి అయిన మరుసటి రోజే పవన్ కళ్యాణ్ హైదరాబాద్ వచ్చేశారు. ఆ వీడియో ఇప్పటికే వైరల్ అయ్యింది. ఇప్పుడు వరుణ్, లావణ్య కూడా కొత్త భార్యాభర్తలుగా అడుగుపెట్టారు. మెగా ఫ్యాన్స్ వీరికి గ్రాండ్ వెల్ కమ్ చెప్పారు. పుష్పగుచ్చాలు ఇచ్చి వీరికి శుభాకాంక్షలు తెలియజేశారు. దీనికి సంబందించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. మరో వైపు మెగా కోడలు, రామ్ చరణ్ సతీమణి ఉపాసన ట్విట్టర్ లో పెళ్లిలో కుటుంబ సభ్యులు అందరూ కలిసి దిగిన ఫోటోలని షేర్ చేసుకున్నారు. నా అందమైన కుటుంబం అంటూ ఉపాసన పిక్స్ పంచుకున్నారు. ఎన్నో మధుర జ్ఞాపకాలు, అద్భుతమైన అనుభవాలని అందించిన వరుణ్, లావణ్యకి ధన్యవాదాలు, మెగా కుటుంబంలోకి లావణ్యకి గ్రాండ్ వెల్ కమ్ అంటూ ఆమె ఇన్‌స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు. ఈ పిక్స్ తో లావణ్య త్రిపాఠిని ప్రేమగా బుగ్గల మీద కిస్ చేస్తూ ఉపాసన, స్నేహారెడ్డి ఉన్న ఫోటో కూడా పంచుకున్నారు. వరుణ్, లావణ్య రిసెప్షన్ ని నవంబర్ 5న గ్రాండ్ గా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ రిసెప్షన్ వేడుకకి సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు అందరూ హాజరు కానున్నారు. లావణ్య త్రిపాఠికి చెందిన ఫ్యామిలీ, ఫ్రెండ్స్ కూడా ఈ రిసెప్షన్ కి రానున్నారు. రేపు గ్రాండ్ గా జరగబోయే ఈ రిసెప్షన్ కి ఇప్పటికే రంగం సిద్ధమైంది. అందరికి ఆహ్వానాలు కూడా వెళ్ళిపోయాయి. సెలబ్రేషన్స్ అన్ని అయిపోయాక వచ్చే నెల నుంచి మరల వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి ఎవరి ప్రాజెక్ట్స్ లో వారు బిజీ కానున్నట్లు తెలుస్తోంది.

## కార్తిని అలా ఫిక్సైన తెలుగు ఆడియన్స్..!



తమిళ హీరో కార్తీ లీడ్ రోల్ లో రాజ్ మురుగన్ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా జపాన్. అను ఇమ్మాన్యుయెల్ హీరోయిన్ గా నటించిన ఈ సినిమా దీపావళి కానుకగా నవంబర్ 10న రిలీజ్ లాక్ చేశారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్ లో జరిగింది. న్యాచురల్ స్టార్ నాని గెస్ట్ గా వచ్చిన జపాన్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నాని, కార్తీ ఫ్యాన్స్ హంగామాతో జరిగింది. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ ఇక్కడకు రావడం చాలా సంతోషంగా ఉంది. ఈగ సినిమా తమిళంలో రిలీజ్ అయ్యాక అక్కడకు వెళ్తే మా తమిళ అబ్బాయిలా ఉన్నావ్ అనేవారు. తమిళ్ నుంచి వచ్చిన హీరోల్లో చాలామంది కార్తీని చూస్తే మన తెలుగు అబ్బాయే అని అనుకుంటారు. అది స్టైల్, సెలెక్ట్ చేసుకునే సినిమాలో కావొచ్చు అందరు తెలుగు ఆడియన్స్ కార్తీని ఓన్ చేసుకున్నారు. లాస్ట్ ఇయర్ 3 హిట్లు కొట్టాడు. ప్రతి సినిమా చాలా కొత్తదనంతో చేస్తారు. ఈ ఇయర్ మరీ షాకింగ్ గా జపాన్ అంటూ వస్తున్నాడు. ఈ గెటప్ చాలా కొత్తగా ఉంది. జపాన్ సినిమా హ్యూజ్ సక్సెస్ అవ్వాలని అన్నారు నాని. అలా మొదలైంది సినిమా టైం లో ఇద్దరం ఏదో ఫంక్షన్ లో కలిశాం. జెర్సీ టైం లో కూడా కార్తీ తనకు ఫోన్ చేశాడు. జపాన్ లాంటి సినిమాలు తీసి కన్విన్స్ చేయడం చాలా కష్టం. ట్రైలర్ చూసినప్పుడు చాలా ఎనర్జీ గా అనిపించింది. నవంబర్ 10న ఆడియన్స్ కి కూడా ఇదే ఎనర్జీ ఇస్తుందని అన్నారు నాని. అను ఇమ్మాన్యుయెల్ మజ్ను తెలుగులో పరిచయమైంది. ఈ సినిమా ఆమె కెరీర్ లో మరో మంచి సినిమాగా నిలవాలని అన్నారు. ప్రభు చేస్తున్న సినిమాలన్నీ తాను ఫాలో అవుతున్నానని. ఈమధ్య కూడా ఒక హిట్ సినిమా చేశారు. జపాన్ కూడా ఆయనకు మంచి సక్సెస్ అవ్వాలని నిర్మాత ప్రభు గురించి చెప్పారు నాని. ఈవెంట్ లో భాగంగా యాంకర్ సుమ నాని, కార్తీలను కొన్ని ఆసక్తికరమైన ప్రశ్నలు అడిగింది. కార్తీతో తాను మల్టీస్టారర్ కి రెడీ అన్నారు నాని. తాను బయోపిక్ చేస్తే రజినికాంత్ ది చేస్తానని అన్నారు. అంతేకాదు కార్తీని తన దసరా లాంటి సినిమాలో చూడాలని అన్నారు నాని.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.